

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 114 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 22, మార్చి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# గ్రూప్ 1 కల ప్రశ్నార్థకమేనా!

"గ్రూప్ "వన్ "అభ్యర్థుల లక్ష్యసాధనలో అసలైన అర్హులకు మోసాలు జరిగాయా !

మూల్యాంకన జవాబు పత్రాలు ఎందుకు దాస్తున్నారు

ప్రశ్నార్థకంగా మారిన ఫలితాల గొడవకు సమాధాన కర్త ఎవరు

ఈడబ్ల్యూఎస్ కోటాలో సంపన్నులంతా సొర్రుతున్నారు

ఎవరి మానాన వాళ్లు మోసాలకు పాల్పడితే ఆధారాలకు నిజాయితీ ఎలా వర్తిస్తుంది

మొదటి గ్రూప్ వన్ రద్దు రెండవ గ్రూప్ వన్ నోటిఫికేషన్‌ల మధ్య ఆంక్షలు వ్యత్యాసం ఏంది

జీవో నెంబర్ 55 మార్చబడి జీవో నెంబర్ 29గా మార్చింది ఎవరి లబ్ధి కోసం

అధిక మార్కులు సాధించిన అభ్యర్థులపై అనుమానాలు వ్యక్తపరుస్తున్న తెలంగాణ సమాజం

77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో రిజర్వేషన్ల హక్కులను హరిస్తుందెవరు : డాక్టర్ బరిగెల శివ



ఫలితాల్లో మార్కులను చూస్తూ అవాక్కవుతున్న అభ్యర్థులు



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించామని చెప్పుకునే గ్రూప్ వన్ మెయిన్ రాత పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనం కోసం ఎంపిక చేసిన సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్ దేశవ్యాప్తంగా తీసుకున్నారా...... తెలంగాణకు మాత్రమే పరిమితం చేశారా అనే దానిమీద పలు అనుమానాలు కలిగించబడున్నాయని డాక్టర్ బరిగెల శివ అభ్యంతరం వ్యక్తపరిచారు. మూల్యాంకన దారుల ఉద్యోగ అర్హత వివరాలు ఉద్యోగ ఐడీలను పబ్లిక్ డొమైన్లో పొందుపరచాలని అడిగారు. ఎక్కువ శాతం డిగ్రీ ఎయిడెడ్ కళాశాలకు చెందిన లెక్చరర్లను మెయిన్ రాత పరీక్ష అభ్యర్థుల జవాబు పత్రాల మూల్యాంకనకు ఉపయోగించారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ఈడబ్ల్యూఎస్ కోటలో అర్హతలు పొందుతున్న అభ్యర్థుల ఆస్తుల వివరాలతో పాటు ఈడబ్ల్యూఎస్ కోటాకు ఎలా అర్హతలు సాధించాలో వివరాలు వెల్లడించాలన్నారు. 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో 2014 నుండి ఎక్కడ చూసిన రిజర్వేషన్ల హక్కులు హరించి వేయబడుతున్నాయన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ కోట ప్రధాన రిజర్వేషన్ కోటాలను దాటుకొని ముందుకెలా వచ్చిందంటూ అనుమానం వ్యక్తపరిచారు. గ్రూప్ వన్ జవాబు పత్రాల మూల్యాంకనకర్తలు ఎంతమంది

- మిగతా 5లో..

# మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వండి

**ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు**

**నాబార్డ్ చైర్మన్‌ను కోరిన సిఎం రేవంత్**

**హైదరాబాద్,మార్చి21(జై భీమ్ న్యూస్):**

మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాబార్డ్ ఛైర్మన్‌ను కోరారు. కో-ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలని, కొత్తగా మరిన్ని కో-ఆపరేటివ్ సొసైటీలను ఏర్పాటు చేయాలని నాబార్డు చైర్మన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో శుక్రవారం నాబార్డ్ చైర్మన్ షాజీ కేవీ భేటీ అయ్యారు. ఆర్ఐడీఫ్ కింద తక్కువ వడ్డీకి రుణాలు అందించాలని నాబార్డు చైర్మన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. స్వయంసహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని సీఎం కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేసి రాష్ట్రంలో మిల్లింగ్ కెపాసిటీ పెంచేందుకు సహకరించాలని ముఖ్యమంత్రి అడిగారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మంజూరైన నాబార్డు స్కీమ్స్ నిధులు మార్చి 31వ తేదీలోగా ఉపయోగించుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకోవాలని సీఎం సూచించారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను నాబార్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రికి నాబార్డు చైర్మన్ ప్రతిపాదించారు. ఈ సమావేశంలో నాబార్డు ప్రతినిధులతో పాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.





"జీవితం" నాకు...
దుఃఖంలో నవ్వడం నేర్పించింది..!!
చిన్న చిన్న విషయాల్లో ఆనందాన్ని
వెతుక్కోవడం నేర్పించింది..!!
ఓడుతూ, ఓడుతూ...
ఎలా గెలవాలో నేర్పించింది..!!
క్షణానికోసారి మారిపోయే లోకంలో
ఎలా బ్రతకాలో నేర్పించింది..!!

మీ శ్రేయోభిలాషి.....
డాక్టర్,బరిగెల శివ జై భీమ్ సంస్థల ఫౌండర్,చైర్మన్

# బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్ ఇంధనశక్తిలో స్వాలంబనకు నిదర్శనమన్న మోడీ





5

# తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్

**సైబర్ సెక్యూరిటీ అడిషనల్ ఎస్పీ వెల్లడి**

**హైదరాబాద్,మార్చి21(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో ఆన్‌లైన్ గేమింగ్‌ను బ్యాన్ చేశారు. బెట్టింగ్ యాప్స్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్యపై సరైన క్లారిటీ లేదని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్పీ ప్రసాద్ అన్నారు. 2017 గేమింగ్ యాక్ట్ ప్రకారం తెలంగాణాలో ఆన్‌లైన్ గేమింగ్ బ్యాన్ అయింది.. మొత్తం 108 ఇల్లీగల్ యూఆర్ఎస్‌లను బ్లాక్ చేశాం.. చైనీస్ యూఆర్ఎల్‌లను ఫాలో కాకుండా అనేక ఇల్లీగల్ పంపుతున్నారు.. ప్రజలకు తమ మొబైల్స్ ద్వారా వచ్చే పాప్ అప్స్ పైనా సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేస్తే వాటిని బ్లాక్ చేస్తామన్నారు. వేరు వేరు ప్రాంతల నుంచి ఫేక్ జీపీఎస్ ద్వారా జీయో ఫెన్సింగ్ యాక్సెస్ జరుగుతుంది.. స్కిల్ గేమింగ్ అని చెప్పే మాటలు అబద్దం.. గేమింగ్ ద్వారా నష్టపోయిన ఒక్క గెమింగ్ కంపెనీ లేదని పేర్కొన్నారు. అయితే, గేమింగ్ కంపెనీ ఏర్పాటు- చేసిన సాఫ్ట్ వేర్ వారు పన్నిన పన్నాగం మాత్రమే.. స్కిల్ గేమ్స్, ఆన్‌లైన్ గేమ్స్ కు దూరంగా ఉండాలి అని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అడిషనల్ ఎస్సీ ప్రసాద్ సూచించారు. స్కిల్ గేమ్, నాన్ స్కిల్ గేమ్స్ తో సంబంధం లేదు.. ప్రతి గేమ్ వలన నష్టాలు ఉన్నాయి.. స్కిల్ గేమ్స్, నాన్ స్కిల్ గేమ్స్ పైనా లీగల్ అభిప్రాయాలు తీసుకుని ముందుకు వెళ్తామని చెప్పుకొచ్చారు. భారత చట్టాల ప్రకారం ఇన్‌ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.



జై భీమ్

## సంపాదకీయం

# జానపద సినీ కథానాయకుడు

తెలుగు సినీ రంగంలో నందమూరి, అక్కినేనిల హవా నడుస్తున్న రోజు ల్లో, సినిమాలు పరిమితంగా నిర్మిస్తున్న కాలంలో మరో హీరోకి అవసరం ఉందన్న ఆలోచన సినీ పరిశ్రమ చెయ్యని వేళ ఆ టాప్ హీరోల తర్వాత హీరోగా గుర్తింపు పొందిన అందాల నటుడు, జాన పద హీరో, నాటి యువతుల కలల రాకుమారుడు కాంతారావు.తాడేపల్లి లక్ష్మీ కాంతారావు అంటే వెంటనే స్ఫురణకు రాక పోవచ్చు. కానీ కత్తి కాంతారావంటే తెలుగు నాట తెలియని వారుండరు. వెండి తెరపై జానపద కథా నాయకుడిగా టి.ఎల్.కాంతారావు వేసిన ముద్ర అలాంటిది. కత్తి పట్టిన జానపద వీరుడు అంటే ఇప్పటికీ కూడా మొదటగా గుర్తుకు వచ్చేది కాంతా రావే. విఠలాచార్య, కాంతా రావుల కలయిక అపూర్వం. ప్రేక్షకులకు గుర్తుండి పోయినప్పటికీ ఆయన పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో సైతం మంచి పాత్రల ద్వారా అరుదైన అభినయాన్ని చూపించారు. నార దుడిగా, కృష్ణుడిగా, అర్జునుడిగా కూడా నటించారు. ఎన్టీఆర్ రాముడిగా నటించిన 'లవకుశ' సినిమాలో లక్ష్మణుడిగా నటించిన కాంతా రావు, రాష్ట్రపతి అవార్డును కూడా అందుకున్నారు. ఆయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 2000లో రఘుపతి వెంకయ్య అవార్డు ప్రదానం చేసి సత్కరిం చింది. ఆయన స్వీయ చరిత్ర "అనగనగా ఒక రాకుమారుడు". తెలంగాణ లోని నల్గొండ జిల్లా కోదాడ ప్రాంతంలో గుడిబండ గ్రామములో 1923లో ఒక కరణీకపు కుటుంబంలో పుట్టి, వంశపారంపర్య పట్వారీ వృత్తిమీద కన్నా ముఖానికి రంగు వేసుకుని నటించటం మీద మక్కువ పెంచు కున్నాడు కాంతారావు. ఏడాది వయసులోనే తండ్రిని కోల్పో యారు. చదువుకునే రోజుల్లోనే నాటకాల పట్ల ఆకర్షితులయ్యారు. ఆపై వెండితెరపైకి వచ్చి నటుడిగా, నిర్మాతగా కూడా మరపురాని సినిమాలను అందించారు. తెలుగు సినిమా రంగములో అనేక సాంఘి క, జానపద, పౌరాణిక పాత్రలు ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశాడు. హెచ్.ఎం. రెడ్డి తీసిన 'నిర్దో షి' (1951), 'ప్రతిజ్ఞ' (1953) మొదలుకుని 450కి పైగా సినిమా ల్లో నటించారు. విఠలాచార్య దర్శకత్వంలో వచ్చిన జానపద చిత్రాల్లో కథానాయకుడిగా ధీరోదాత్తంగా నటించి పేరు సంపాదించారు. నిర్మాతగా 'సప్త స్వరాలు', 'గండర గండడు', 'ప్రేమ జీవులు', 'గుండెలు తీసిన మొన గాడు' సినిమాలు తీశారు. రామారావు, నాగేశ్వరరావు లకు సమకాలికులుగా కొన్ని సందర్భా లలో వారితో సమానమైన గుర్తింపు పొందారు. దాసరి నారాయణరావు మాటల్లో "తెలుగు చలనచిత్ర సీమకు రామారావు నాగేశ్వర రావులు రెండు కళ్ళైతే , వాటి మధ్య తిలకం వంటివారు కాంతారావు. ధరించిన కాంతారావు నిర్దోషి చిత్రం ద్వారా సినీరంగ ప్రవేశం చేశారు. ఈయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2000 లో రఘుపతి వెంకయ్య పురస్కారంతో సత్కరిం చింది. ఆయన మొత్తం 400 పైగా చిత్రాలలో నటించాడు. ఒక దశాబ్దంపాటు హీరోగా రెండవ హీరోగా ఎన్నెన్నో పాత్రలు పోషించారు. 'నారదుడి' పాత్రకు కాంతారావును తప్పించి మరెవరినీ ఊహించు కోలేనంతగా మెప్పిం చాడు. పౌరాణిక పాత్రలైన రాముడు, కృష్ణుడు పాత్ర ల్లోనూ ఎన్టీఆర్ తరువాత కాంతారావుగా గుర్తింపు జానపద హీరోగా కాంతారావుకు తిరుగులేదు. కాంతారావు కుమారుడు రాజా, సుడిగుండాలు సినిమాలో నటించాడు. ఆ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకున్నాడు. యువ నటులు రావడం, జానపద చిత్రాలు తగ్గిన క్రమంలో, స్వయంగా సప్తస్వరాలు (1969)బీ గండర గండడు (1969)బీ ప్రేమ జీవులు (1971)బీ గుండెలు తీసిన మొనగాడు (1974)బీ స్వాతి చినుకులు (1989) తదితర చిత్రాలకు నిర్మాతగా వ్యవహ రించారు. సినీ ప్రొడక్షన్ లో ఏ మాత్రం అనుభవం లేని కాంతా రావు స్వయంగా సినిమాలు తీసిన సమయాన 1969 నాటికి తెలంగా ణ రాష్ట్ర సాధన తొలిదశ ఉద్యమం సాగుతోంది. సినిమాలు ఆడే పరిస్థితి లేదు. 'సప్త స్వరాలు' 'గండర గండడు' వంటి సినిమాలు బాగున్నా ఆయన్ని ఆర్థికంగా ఆదుకోలేక పోయాయి. 'ప్రేమ జీవులు' సినిమా ఫ్లాప్. భారీ నష్టం. అయినా సినీ రంగంలోనే వెతుక్కో వాలని ఆ తర్వాత తీసిన మరో రెండు సినిమాలు కూడా లాభాలను చేతికి అందివ్వలేదు. ఫైనాన్షియర్లకు వడ్డీలు కట్టటంతో సరిపోయింది. క్యారక్టర్ ఆర్టిస్ట్ గా కొత్త అవతారం ఎత్తాల్సి వచ్చింది. ఈ లోగా తెలుగు సినీ పరిశ్రమ హైదరాబాద్ కు తరలింది. పెరిగిన అప్పుల వల్ల చివరికి కట్టు కున్న ఇల్లును అమ్ముకుని, అప్పులు తీర్చి, ఒక చిన్న పెట్టెతో హైదరా బాద్ చేరారు. చిరుపాత్రలు, టి.వి. సీరియళ్ళు చేశారు. నటుడిగా కాక, వ్యక్తిగతం గా చాలా ఇబ్బందులు పడ్డారు. ఏవయినా సభలకు పిలిస్తే ఇచ్చే డబ్బులు, సన్మానాలు చేసి ఇచ్చే డబ్బుల కోసం ఆశగా ఎదురుచూసే పరిస్థితి. ప్రభుత్వ పరంగా గుర్తింపు లేదు. అతికష్టం మీద ఇచ్చిన రఘుపతి వెంకయ్య అవార్డు తప్పించి మరేమీ లేదు. అన్నీ నిరాశలే. చిట్టచివరి వరకు సొంత ఇంటికల కంటూనేవున్నారు. అడపాదడపా సినీ పెద్దలు ఎవరయినా సహాయం అందించినా అది ఇంటికి సరిపోయేంత కాదు. ఇల్లు గడవటానికి సరిపోయేంత మాత్రమే. చివరికి క్యాన్సర్ బారిన పడ్డారు. అదీ ఆలస్యంగా గుర్తింపు. ఏ దురలవాట్లూ లేక, ఎవరికీ హాని చేయని మనిషి ఒక్క సంవత్సరంలో శరీరాన్ని తినేసిన క్యాన్సర్ దెబ్బకు మరణించారు. సినీరంగానికి వెలుపల స్నేహితులు ఉన్న వాడు కాదు కాంతారావు. తాను పుట్టి పెరిగిన సముద్రమే చేపను ఎత్తి అవతల వేస్తే అది ఎలా విలవిలా కొట్టుకుంటుందో, అలా సినీరంగమనే సముద్రపు ఆటు పోట్లకు బలైన రాకుమారుడు కాంతారావు. ప్రేక్షకుల మనసులో చెరగిపోని ముద్ర వేసిన కాంతా రావు, తన 85వ ఏట, 2009 మార్చి 22న క్యాన్సర్ వ్యాధి మూలంగా హైదరాబాద్‌లో మరణించారు.



# డీలిమిటేషన్‌తో ఎవరికి ప్రయోజనం?

ఉత్తరాన బిజెపి ఎత్తుగడలు నెగ్గినాయి. దేశంలో కొన్ని లౌకిక పార్టీలు చీకటి లోకంలో మగ్గినాయి అన్న గజ్జెల మల్లారెడ్డి మాటలు మళ్ళీ గుర్తొస్తున్నాయి. తాము చేసే ప్రతీ పనిలో ఏదో ఒక మెలిక పెట్టడం బిజెపికి అలవాటే. ఆ మెలిక కూడా మామూలుగా ఉండదు, దాని ప్రభావం చాలా పెద్దగానే ఉంటుంది. తనకు మాత్రమే ప్రయోజనం చేకూరి, ఇతరులు ఇరుకున పడేసేలా బిజెపి చక్కటి వ్యూహంతో ఇరుకున పెడుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కూడా అదే పని చేసింది. ఆ బిల్లు లోక్‌సభ, రాజ్యసభలో ఆమోదం పొందింది కానీ అది అమలు అవ్వాలంటే మాత్రం కొన్ని మెలికలు ఉన్నాయి. అది జనాభా గణన, డీలిమిటేషన్. ఈ రెండింటిలో జనాభా గణన అంశాన్ని పక్కనపెడితే డీలిమిటేషన్ ప్రక్రియ మాత్రం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పార్లమెంటరీ లేదా అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను పునర్నిర్మించే ప్రక్రియనే డీలిమిటేషన్ అంటారు. జనాభా ప్రాతిపదికన ప్రజాప్రతినిధులు ఉండేలా సీట్లు కేటాయించాలన్న ఆలోచనతో ఈ డీలిమిటేషన్‌ని తెరమీదకు తీసుకొచ్చారు. అంటే పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసనసభలో, ప్రతి ప్రతినిధి సభలో సమాన సంఖ్య లో జనాభాకు ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. అయితే ఈ డీలిమిటేషన్ ప్రక్రియని అమలు చేయాలంటే ముందుగా రాజ్యాంగం ప్రకారం జనాభా గణన చేయాల్సి ఉంటుంది. నిజానికి 2021లో జనాభా గణన జరగాల్సి ఉంది. కానీ అప్పుడు కొవిడ్ మహమ్మారి కారణంగా అది జరగలేదు. మరో విషయం ఏమిటంటే మోడీ ప్రభుత్వం ఇంతవరకూ జనాభా గణన ప్రారంభించలేదు. ఉత్తర భారతంతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా రేటు చాలా తక్కువ. ఉత్తరాదిన జనాభా గణనీయంగా పెరిగిపోతుంటే దక్షిణాదిలో మాత్రం జనాభా నియంత్రణపై కేంద్రం నిబంధనల్ని పాటిస్తున్నారు. అందుకే జనాభా పెరుగుదల దక్షిణాది రాష్ట్రాల్లో ఒక క్రమంలో ఉంది. మొత్తంగా చెప్పాలంటే దక్షిణాది కన్నా ఉత్తరాది జనాభా ఎక్కువ. ఇలాంటప్పుడు డీలిమిటేషన్ ప్రక్రియ అనేది ఉత్తరాది రాష్ట్రాలకే ప్రయోజనం చేకూరుస్తుంది. జనాభా ప్రాతిపదికన సీట్లు ఉండాలన్నది నియమం కాబట్టి ఉత్తరాదిన జనాభా ఎక్కువగా ఉండటంతో అక్కడ సీట్లు పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కానీ దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తక్కువగా ఉండటంతో, ఉన్న సీట్లలో కోతపడే ప్రమాదం ఉంది. రాజ్యాంగం ప్రకారం జనాభా లెక్కింపు తర్వాత కేంద్రం ఖచ్చితంగా చేయాల్సిన పనుల్లో నియోజకవర్గాల పునర్విభజన ఒకటి. జనాభా ప్రాతిపదికన దేశవ్యాప్తంగా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నియోజకవర్గాలను విభజించి, సరిహద్దులు గుర్తిస్తారు. అలాగే ఏయే నియోజకవర్గాలకు ఎస్‌సి, ఎస్‌టి ప్రాతినిధ్యం అవసరం ఉందనే లెక్కలు కూడా తేలుస్తారు. పార్లమెంట్ చట్టం ప్రకారం కేంద్రం ఒక డీలిమిటేషన్ కమిషన్‌ని ఏర్పాటు చేస్తుంది. సుప్రీం కోర్టు రిటైర్డ్ జడ్జి ఈ కమిటీకి చైర్మన్‌గా ఉంటారు. కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌తో పాటు అన్ని రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్స్ ఇందులో సభ్యులుగా ఉంటారు. 1952లో తొలి డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటైంది.1951 జనాభా లెక్కల ప్రకారం 36 కోట్ల 10 లక్షల జనాభాకు 494 లోక్‌సభ స్థానాలను గుర్తించారు. 1963లో రెండో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటైంది. 1961 జనాభా లెక్కల ప్రకారం 43 కోట్ల 90 లక్షల జనాభాకు లోక్‌సభ స్థానాల సంఖ్యను 522కు పెంచారు.అలాగే 1973లో 54 కోట్ల 80 లక్షల జనాభాకు గాను ఆ సంఖ్యను 543 కు పెంచారు. ఆ తరువాత 2002 కూడా మరోసారి నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. 2001 జనాభా లెక్కల ప్రాతిపదికన కాకుండా 1973 నాటి జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ స్థానాల సంఖ్యను పెంచకుండా, తగ్గించకుండా 543 స్థానాలనే కొనసాగించారు. అంతేకాదు మరో 25 ఏళ్ల వరకు అంటే 2026 వరకు డీలిమిటేషన్ ప్రక్రియను చేయరాదని 84వ సవరణ ద్వారా పార్లమెంట్‌లో ఒక చట్టం చేశారు.

1952లో అప్పటి భారత ప్రభుత్వం జనాభా పెరుగుదలను అదుపులో పెట్టడం కోసం ఫ్యామిలీ ప్లానింగ్ ప్రోగ్రాంను తెరపైకి తీసుకొచ్చింది.1976 తర్వాత ఈ కార్యక్రమం ఉధృతంగా కొనసాగింది. కేంద్రం ఆదేశాల ప్రకారమే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను అమలు చేయడంలో చాలా చురుకుగా వ్యవహరించాయి.జనాభా పెరగకుండా చూసుకోవడంలో విజయం సాధించాయి. దీంతో ఉత్తరాది రాష్ట్రాల జనాభాతో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల జనాభా పెరుగుదల చాలా వరకు తగ్గింది. కానీ దక్షిణాది రాష్ట్రాలు సాధించిన ఈ విజయమే ఇప్పుడు తమ పాలిట శాపమైంది. ఎందుకంటే జనాభా ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరగనుండటంతో ఎక్కువ జనాభా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ లోక్‌సభ స్థానాలు పెరుగుతాయి. తక్కువ జనాభా ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు లోక్ సభ స్థానాల సంఖ్య తగ్గుతుంది. ఇది కేవలం లోక్‌సభలోనే కాదు రాజ్యసభలో రాష్ట్రాలకు కేటాయించే రాజ్యసభ సభ్యుల సంఖ్యపై కూడా అంతే ప్రభావం చూపిస్తుంది. దీంతో భవిష్యత్‌లో పార్లమెంట్‌లో అన్ని రకాలుగా తమ రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గిపోతుంది. దీని వల్ల పార్లమెంట్‌లో తమ డిమాండ్లను వినిపించే అవకాశాలు, హక్కులతో పాటు కేంద్రం ఇచ్చే నిధులను కూడా కోల్పోతుంది.ప్రస్తుతం లోక్‌సభలో మొత్తం 543 స్థానాలు ఉండగా అందులో దక్షిణాది రాష్ట్రాల నుండి 129 మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. అంటే మొత్తం సంఖ్యలో ఇది కేవలం 24 శాతం మాత్రమే. వాటిలో తెలంగాణ నుండి 17, ఏపి నుండి 25, కేరళ నుండి 20, తమిళనాడు నుండి 39, కర్ణాటక నుండి 28 స్థానాలు ఉన్నాయి. 1951, 1961, 1971 జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ స్థానాలు పెరిగిన తీరు చూస్తే ఇప్పుడున్న జనాభా ప్రకారం ప్రతీ 20 లక్షల మందికి ఒక లోక్‌సభ స్థానం ప్రకారం విభజించే అవకాశం ఉంది. అలా చూసుకుంటే మొత్తం లోక్‌సభ స్థానాలు 543 నుండి 753 కు పెరుగుతాయి. అప్పుడు తెలంగాణకు 3 స్థానాలు పెరిగి 20, ఆంధ్రప్రదేశ్‌కు 3 స్థానాలు పెరిగి 28, తమిళనాడుకు 2 స్థానాలు పెరిగి 41, కర్ణాటకకు 8 స్థానాలు పెరిగి 36 స్థానాలు ఉండగా కేరళకు 1 స్థానం తగ్గి 19 స్థానాలు ఉండనున్నాయి. పెరగబోయే మొత్తం 753 స్థానాల్లో దక్షిణాది రాష్ట్రాల వాటా కేవలం 144 మాత్రమే ఉంటుంది. అంటే మొత్తం పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల వాటా ఇప్పటి వరకు ఉన్న 24 శాతం నుండి 19 శాతానికి తగ్గుతుంది. ఇప్పటికే 80 లోక్‌సభ స్థానాలతో ఉత్తరప్రదేశ్ ఎక్కువ స్థానాలు ఉన్న రాష్ట్రంగా నెంబర్‌వన్ స్థానంలో ఉంది. అందుకే కేంద్రం లో అధికారంలోకి రావాలంటే ఏ పార్టీకైనా యుపిలో విజయం ఎంతో ముఖ్యం. 2026 డీలిమిటేషన్ తరువాత యుపిలో లోక్‌సభ స్థానాల సంఖ్య 80 నుండి 128కి పెరిగే అవకాశం ఉంది. అదే కానీ జరిగితే ఈ నియోజకవర్గాల పునర్విభజనతో ఎక్కువ లాభం పొందే రాష్ట్రం యుపి అవుతుంది. ఇక ప్రస్తుతం యుపిలో ఎక్కువగా ఏ పార్టీ హవా నడుస్తుందో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన పనిలేదు. ఆ తరువాత ఎక్కువ లాభం పొందే రాష్ట్రాల్లో బీహార్ ఉంటుంది. యుపి తరువాత ఎక్కువ జనాభా ఉన్న బీహార్ లో ఇప్పుడున్న లోక్‌సభ స్థానాల సంఖ్య 40 నుండి 70కి పెరిగే అవకాశం ఉంది. మహారాష్ట్రలో ఇప్పుడున్న 48 లోక్‌సభ స్థానాల నుండి 68కి పెరిగే అవకాశం ఉంది. మధ్యప్రదేశ్‌లో ఇప్పుడున్న 29 స్థానాల నుండి 47కు పెరిగే అవకాశం ఉంది. అలాగే రాజస్థాన్‌లో 25 స్థానాల నుండి 44 స్థానాలకు పెరిగే ఛాన్స్ ఉంది. ఈ అంచనాల ప్రకారం దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం భారీగా తగ్గిపోనుండగా ఉత్తరాది రాష్ట్రాల ప్రాతినిధ్యం భారీగా పెరిగిపోనుంది. అంటే దక్షిణాది రాష్ట్రాలు భయపడుతున్నట్టు ఇక్కడి ఓట్లు, సీట్లతో సంబంధం లేకుండానే ఉత్తరాది సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయొచ్చు.బిజెపి వాదన ప్రకారం సీట్లు పెరుగుతాయన్నది నిజమే. కానీ ఇదే సమయంలో ఉత్తరాదికి ఎన్ని సీట్లు పెరుగుతున్నాయో చెప్పడం లేదు. ఎందుకంటే ఉత్తరాదికి పెరిగే సీట్లతో పోల్చితే దక్షిణాదిన పెరిగే సీట్ల శాతం చాలా చాలా తక్కువ. ఒక్కముక్కలో చెప్పాలంటే దక్షిణాది ఎంపి సీట్లు అక్కర్లేకుండానే ఉత్తరాదిన గెలిచే సీట్లతో కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయొచ్చు. అలాంటప్పుడు దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయంగా ఎలాంటి ప్రాధాన్యతా ఉండకపోవచ్చు. పైగా నియోజకవర్గాల సంఖ్యను బట్టే నిధులు విడుదలవుతాయి. దక్షిణాదికి వచ్చే నిధుల్లోనూ భారీ కోత పడొచ్చు. అంతిమంగా తాజా జనాభా లెక్కల ప్రకారం లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేస్తే మాత్రం దక్షిణాదికి అన్ని విషయాల్లో మొండిచెయ్యే అనేది రాజకీయ పార్టీలు, రాజకీయ విశ్లేషకుల మాట. అయితే ఈ డీలిమిటేషన్‌పై దక్షిణాదిన పెద్ద చర్చే జరుగుతోంది. కాకపోతే ఒక్క తమిళనాడు మినహా ఏ రాష్ట్రం కూడా దీనిపై సీరియస్‌గా పోరాడాలని అనుకోవడం లేదు. కాబట్టి చైతన్యపూరితమైన చరిత్ర కలిగిన దక్షిణాది రాష్ట్రాలు ఇకనైనా ఈ అంశంపై ఐక్యంగా పోరాడితే తప్ప అన్ని రంగాల్లో కేంద్ర నుండి రావాల్సిన వాటాలు దక్కవు.

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారము. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపరూపమైన పదార్థము. మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతే అవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టి గడ్డలా ఉంటుంది భూమి. భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. అంతటి అమూల్యమైన నీటి విలువను తెలుసు కోడానికి, దానిని వృథా చేయకుండా అవగాహన కల్పించడానికి ఐక్యరాజ్యసమితి 1993 నుంచి ప్రతి సంవత్సరం మార్చి 22న అంతర్జాతీయ జల దినోత్సవంగా గుర్తించాలని నిర్ణయించింది. ఐక్య రాజ్య సమితి, ప్రపంచ జల దినోత్సవాన్ని 1992 యునైటెడ్ నేషన్స్ కాన్ఫరెన్స్ ఆన్ ఎన్విరాన్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్, రియో డి జెనీరియో సమావేశంలో ప్రతిపాదించింది. దీన్ని 1993వ సంవత్సరం నుంచి నిర్వహించడం ప్రారంభించారు.

మెరుగైన మంచి నీటి వనరుల నిర్వహణ, ప్రాముఖ్యత పట్ల అవగాహనా కల్పించడం కోసం ఐక్య రాజ్య తెలంగాణ ప్రతి సంవత్సరం మార్చి 22ను ప్రపంచ జల దినోత్సవంగా జరుపుతుంది. భారత్‌లో సింధు నాగరికత, ఈజిప్టులో నైలు నది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. మన చరిత్రంతా జలవనరుల తోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించు కోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి. భారతీయులకు నీటి విలువ తెలుసు కనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారతులిస్తారు. నారం అంటే నీరు. నీటిలో ఉంటాడు కాబట్టి శ్రీమహావిష్ణువుకు నారాయణుడు అని పేరు. నీటినే రూపంగా స్వీకరించి విష్ణువు నీటి విలువను చెప్తున్నాడు. శివుడు ఏకంగా గంగను తన తలపై ధరించి గంగాధరుడయ్యాడు. నీటిని వృథా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. నీరు మూడు రూపాలలో... ఘన రూపం అంటే మంచు గడ్డల రూపంలోను, ద్రవ రూపం, సముద్రాలు, నదులు, తటకములు మొదలగునవి, వాయు రూపంలో భూమండలం పై 71 శాతానికి పైగా ఆవరించి ఉంది. క్రొత్త క్రొత్త సమ్మేళన పదార్థముల తోను, విష పూరిత రసాయన పదార్థాల తోను నీరు కలుషిత మౌతున్నది. అలా కలుషితమైన జలము జల చక్రము ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థములను, అనగా రసాయన పదార్థములను కూడా కలుపుకొని వాయు రూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించ గానే ద్రవించి తిరిగి వర్ష రూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినపుడు రంగులలో వర్షము కురవడము, ఆమ్ల వర్షాలు కురవడము సర్వ సాధారణము. దాంతో ప్రకృతికి అపార నష్టము జగురుతున్నది. జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి, ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త దావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవ రసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్లు నడిచి పోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచి నీళ్లు దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగు నీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహు దూరం కిలో మీటర్ల వరకు నడిచి వెళ్లి త్రాగు నీటిని తెచ్చుకునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటి వనరులలో 99% ఉన్నది ఉప్పునీరే. ఇది 97% సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది త్రాగడానికి పనికొచ్చే నీరు 1% మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86%, నదుల్లో 0.02% ఉండగా మిగిలినవి భూగర్భ జలాలు. ప్రపంచ వ్యాప్తంగా త్రాగడానికి ఉపయోగపడే నీరు 0.3% మాత్రమే. నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ. జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా..నీటిని వృథా చేస్తున్నాం..నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడి పోతుంటే..మనకు అందుబాటులో ఉన్న నీటిని వృథా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే..2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని. ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ..(కెమికల్ బాత్) వాటితోనే స్నానాలు చేస్తారనీ..దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టు కాపలా కాసా పరిస్థితి ఉంటుందని.. తలంటు కోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడి గుండుతో జీవిస్తారనీ, స్త్రీ పురుషులందరూ రోజు తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితిని ఎలా ఉంటుందో అంచనా వేయొచ్చు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా.. ఉన్న నీటిని సద్వినియోగం చేసు కోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వి నియోగం..తదితరాలన్నింటికీ ప్రాధాన్య మివ్వాలి.



# బాలల హక్కులు,బాల్య వివాహ చట్టాల పైన అవగాహనా సదస్సు

**వరంగల్: (జై భీమ్ న్యూస్)**

షేర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో బాలల హక్కులు, బాల్య వివాహ చట్టాల పైన అవగాహనా సదస్సు శుక్రవారం వరంగల్ అర్బన్ జిల్లా కేంద్రం లోని ఎల్కతుర్తి మండలంలోని, చింతలపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ స్కూల్,అంగన్వాడీ సెంటర్ నందు షేర్ ఎన్జీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలల హక్కులు, బాల్య వివాహ చట్టాలు పైన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ అవగాహనా సదస్సులో (జస్ట్ ఫర్ రైట్స్ చిల్డ్రన్) హనంకొండ షేర్ ఎన్జీఓ సీఎస్ఎంబీ జగన్ మాట్లాడుతూ బాలలు ఎదురుకుంటున్న సమస్యలు ముఖ్యం గా బాల్య వివాహాలు, బాలకార్మికులు, బడి మానివేసిన పిల్లలు, బాలలపై లైంగిక వేధింపులు మరియు అక్రమ రవాణా మొదలగు సమస్యలు వాటి పరిణామాలు వివరించారు,వాటికీ సంబదించిన చట్టాలను తెల్పి,పిల్లలు ను అన్ని రంగాలలో ముందు ఉంచాలని దాని కోసం చదువు పైన ఇష్టం పెంచుకొనే విధంగా వారు ఆ దిశగా ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలి అని, బాలలకు హక్కులను అనగా జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు,అభివృద్ధి చెందే హక్కులను వివరిస్తూ బాధ్యతలను గురించి వివరించారు. హక్కులకు భంగం కలిగి నప్పుడు బాలలకు ఉన్నా చట్టల ద్వారా రక్షణ పొందాలని,టాల్ ఫ్రీ నెంబర్ 1098 కి కాల్ చెయ్యాలని చెప్పారు.అంగన్వాడీ టీచర్ మాలతీ మేడం మాట్లాడుతూ పిల్లలు సోషల్ మీడియాకి దూరంగా ఉండాలని, అపరిచితులను నమ్మవద్దు అనగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో షేర్ ఎన్జీఓ ప్రతినిది జగన్, అంగన్వాడీ టీచర్ మాలతీ,ఎంపీపీఎస్ స్కూల్ టీచర్స్, పిల్లలు ప్రజలు పాల్గొన్నారు.




# అసెంబ్లీ ముట్టడిచిన పిడిఎస్యూ విద్యార్థులు

**విద్యారంగానికి 20%శాతం కేటాయించలని పిడీఎస్ యూ డిమాండ్**
**ప్రజాపాలనలో అక్రమ అరెస్టులను ఖండించండి పిడీఎస్ యూ**

**హనుమకొండ: (జై భీమ్ న్యూస్)**




రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ ఈరోజు పిడిఎస్యు ఆధ్వర్యంలో తలపెట్టిన చలో అసెంబ్లీ సందర్భంగా పి డి ఎస్ యూ విద్యార్థి సంఘ నాయకులను విచక్షణారహితంగా కొడుతూ అక్రమ అరెస్టు చేసి నిర్బంధించారు. ఈ అరెస్టులను ఖండిస్తూ పిడిఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని కోరారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లో, గురుకులాలలో, మెడికల్ కళాశాలలో, నర్సింగ్ కళాశాలలో, నూతనంగా ఏర్పాటు చేసిన పాలిటెక్నిక్, జేఎన్టీయూ కళాశాలకు నూతన భవనాల నిర్మించడానికి బడ్జెట్ కేటాయించకుండా కేవలం 7.57 కేటాయించడం సరైనది కాదని ఇది విద్యా వ్యతిరేక బడ్జెట్ అని ఆరోపించారు అసెంబ్లీలో బడ్జెట్ను సవరించి విద్యారంగానికి 20%శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు,విద్యా రంగానికి తక్కువ నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను నీరు కార్చే కుట్ర జరుగుతుందని అలాగే నూతన జాతీయ విద్యా విధానాన్ని 2020ని,యు జి సి నూతన ముసాయిదాకు మరియు డి టెన్షన్ విధానాలను వ్యతిరేకిస్తూ తెలంగాణలో అమలు చేయబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడో గ్యారంటీ కిందఇచ్చిన ప్రజాస్వామ్య పాలన సిగ్గుపడే విధంగా ఉస్మానియా యూనివర్సిటీలో వి సి జారి చేసిన సర్కులర్ ఉందని ఇలాంటి విధానాలు అప్రజాస్వామ్యానికి నిదర్శనం అని ఈ సర్కులర్ ని వెనక్కి తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ అసెంబ్లీ ముట్టడిలో ఇమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ జిల్లా నాయకులు రాజేష్ వివిధ జిల్లాల పిడీఎస్ యూ నాయకులను అరెస్ట్ చేసి హైదరాబాద్ లోని కంచన్ బాగ్, చంద్రయాన్ గుట్ట పోలీస్ స్టేషన్లాకి తరలించడం జరిగింది విరిని తక్షణమే విడుదల చేయాలనీ పిడీఎస్ యూ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తూ ప్రజాసంఘుల ను విద్యార్థి సంఘులను ఈ అరెస్ట్లు ఖండించాలని కోరారు.

# హనీ ట్రాప్ వెనుక కీలక మంత్రి ఎవరో బయటపెట్టాలి - సీతారాం గుండప్పలి

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**




నిన్న కర్ణాటక అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వ సహకార శాఖ సీనియర్ మంత్రి కె.ఎన్.రాజన్న అసెంబ్లీలో ఓ ప్రముఖ మంత్రిని ట్రాప్ చేసేందుకు కుట్ర జరుగుతోందని, అదేవిధంగా 48 మంది రాజకీయ ప్రముఖులపై కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. బీజేపీకి చెందిన ప్రముఖ ఎమ్మెల్యే బసవరాజ పాటిల్ యత్నాల్, మునిరత్నం సహా పలువురు ఎమ్మెల్యేలు కూడా దీనిపై చర్చించారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాం గుండప్ప ఈరోజు విలేకరులతో మాట్లాడుతూ ఇంత తీవ్రమైన ఆరోపణ వెనుక ఉన్న కీలక మంత్రి ఎవరో ప్రభుత్వం వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఇతరులను బలితీసుకునే దుర్మార్గపు పోకడ రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా కొనసాగుతోంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఈ కుటిల రాజకీయ కుట్రలను తిప్పికొట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిలతో కమిషన్ వేసి, ఈ కుట్రల వెనుక ఉన్న కీలక మంత్రి, కింగ్‌పిన్‌లను ప్రజలకు వెల్లడించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీతారాం గుండప్ప డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బడ్జెట్ పై జరిగిన చర్చ ప్రభుత్వ ధరల పెంపు విధానాన్ని, వైఫల్యాలను పూర్తిగా బట్టబయలు చేసింది. తమ వైఫల్యాలను ప్రజల ముందు కప్పిపుచ్చుకునేందుకు సభ వైపు ఇలాంటి బాంబును విసిరి ప్రజలను దారి మళ్లించే దురుద్దేశం కూడా ఉండొచ్చని సీతారాం గుండప్ప అనుమానం వ్యక్తం చేశారు.

# హెచ్ సీయూ భూములపై రేవంత్ రెడ్డి కన్ను : ఏబివిపి



**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

హెచ్ సీయూ భూముల వేలాన్ని ఆపివేయాలని,వెంటనే ఆ భూములను యూనివర్సిటీ యాజమాన్యానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఏబివిపికాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద నిరసన తెలియజేయడం జరింగింది. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల.రాంబాబు మాట్లాడుతూ” కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థులు చదువుకునే యూనివర్సిటీల పై కక్ష్య కట్టిందని, వాటి భూములను కాజేసి తన అనుయాయులకు అప్పగించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని అన్నారు. ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే ఏ విధంగా ఉంటుందో తన చర్యల ద్వారా రేవంత్ రెడ్డి చూపిస్తున్నాడని అన్నారు. గతంలో విద్యార్థులు,మేధావులు,విద్యావేత్తలు వ్యతిరేకించినా అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను హై కోర్టు నిర్మాణం పేరిట 100 ఎకరాలు లాక్కునారని,ఇప్పుడు డెవలప్మెంట్ పేరుతో 400 ఎకరాల హెచ్ సీయూ భూములు దొబ్బడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.ఎంతో ప్రతిష్ఠాత్మకమైన హక్కుల, అగ్రికల్చర్ యూనివర్సిటీల పైనే కన్నేసిన రేవంత్ రెడ్డి,ఓయూ నిర్బంధాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వం మిగతా యూనివర్సిటీల పై కూడా కన్నేసిందని విద్యార్థులు మేల్కొని ఉద్యమాలకు సిద్ధం కావాలని, లేకపోతే యూనివర్సిటీలకు మనుగడ ఉండదన్నారు. ప్రభుత్వం వెంటనే వేలాన్ని నిలిపి వేసి హెచ్ సీయూ అప్పగించాలని లేకపోతే ఏబివిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్షుడు మేరుగు.సాయి కుమార్, ఇంచార్జ్ నిమ్మల రాజేష్, రాష్ట్ర నాయకులు అంబాల కిరణ్,ప్రశాంత్,పూజ,శివ, రాజ్ కుమార్,సాయి ప్రియ,అభి, ఫణీంద్ర,చంద్రశేఖర్,జగత్ కృష్ణ,విష్ణువర్ధన్,వంశీ,జానకిరాం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అదనపు రుణాలు అవసరం

**మంజూరుకు ఒప్పుకున్న బ్యాంకర్లు**
**రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి**
**తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు**




**హనుమకొండ: (జై భీమ్ న్యూస్)**

రైతులకు పంట రుణాలకు ఆధారంగా దీర్ఘకాలిక రుణాలు అవసరం ఉన్న నేపథ్యంలో వారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తెలంగాణ హైకోర్టులో తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు ప్రజా ప్రయోజన వాజ్యం వేశారు. దానికి సంబంధించినటువంటి హైకోర్టు హనుమకొండలోని న్యాయ సేవా సదన్ లో హనుమకొండ,వరంగల్ న్యాయ సేవాధికారుల కార్యదర్శుల సమక్షంలో బ్యాంకర్లు,రెవెన్యూ అధికారులు,వ్యవసాయ అధికారులు,రైతులతో సమావేశం నిర్వహించారు. శుక్రవారం హనుమకొండ ప్రెస్ క్లబ్బులో ఏర్పాటు చేసిన సమావేశంలో హనుమకొండ వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శులు సీనియర్ జడ్జ్ కాస్మా దేశ పాండే , ఏం.సాయి కుమార్ లు మాట్లాడుతూ బ్యాంకుల నుంచి పంట రుణాలకు ఆధారంగా దీర్ఘకాలిక రుణాలు అవసరం ఉన్నటువంటి రైతులు రుణ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అర్హులైన రైతులందరూ ప్రైవేటు అప్పులు తీర్చుకోవడానికి రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకర్లు సైతం ఒప్పుకున్నారని తెలిపారు. తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పాకాల శ్రీహరి రావు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రైవేట్ అప్పుల బాధతో ఉన్న రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వెంటనే వారి బ్యాంకులలో అప్పు కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికల కిషన్ రావు హనంకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, రైతులు తిరుపతి, రాజు, బాబురావు, సీఫా కోఆర్డినేటర్ తోకల ఆదిరెడ్డి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ మేనేజర్ శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి రవికుమార్, వివిధ గ్రామాల రైతులు వంకే రాజు నాగూర్ల వాజీరు రాజీరు సురావు బాపూరావు కోడెపాక సారయ్య రైతులతో పాటు,వివిధ బ్యాంకుల మేనేజర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భీమవాదా దళిత సంఘర్ష సమితి ఆధ్వర్యంలో కాన్షీరాం జయంతి







**కోలార్ జై భీమ్ న్యూస్ :**

భీమవాదా దళిత సంఘర్ష సమితి ఆధ్వర్యంలో బహుజన నాయకుడు మాన్యవర్ కాన్షీరాం 91వ జయంతిని కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా విలేఖరుల భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంగారుపేట సర్కిల్‌లోని డా.బాబా సాహెబ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంతర్గంగ రోడ్డులోని విలేఖరుల భవనం వరకు ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం 2.30 గంటలకు రాజ్యసమితి సమావేశం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భీమవాదా దళిత సంఘర్ష్ సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ బి.ఎన్.వెంకటేష్, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు సిద్ధార్థ సింగే, సంజయ్ కాంబ్లే, డి.సిద్ధరాజు, కోలారు జిల్లా ఇన్ ఛార్జి సావిత్రమ్మ, ఎస్.బాబు నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# డప్పులు పంపిణీ చేసిన టేస్కాబ్ చైర్మన్ మార్నేని

**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

మండల కేంద్రంలో ఐనవోలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చింత అశోక్ ఆధ్వర్యంలో మార్నేని రవీందర్ రావు,మధుమతి దంపతులు 130 డప్పులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొక్కల నారాయణ,మరుపట్ల దేవదాసు,మండల కార్యదర్శి బరిగెల ఏలియా, మండల ఉపాధ్యక్షుడు బరిగెల ఆరోగ్యం, ఎంఎస్పి మండల అధ్యక్షులు ఇస్లాం బాబు,ఉపాధ్యక్షులు బర్ల బాబు,ఎమ్మార్పీఎస్ మండల నాయకులు ఆరూరి కుమార్, మండల నాయకులు రమేష్,ఐనవోలు మండల ఎంఆర్పిఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు మరియు ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జై భీమ్ POWER OF PEOPLE

# విజయవాడ హజ్ ఎంబార్కేషన్ తొలగింపు దుర్మార్గం

**వెంటనే పునరుద్ధరించాలి**

**అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ డిమాండ్**

**సత్యసాయి జిల్లా జై భీమ్ న్యూస్ :**



విజయవాడ నుంచి హజ్ యాత్రకు వెళ్లే ఎంబార్కేషన్ పాయింట్ను తొలగించడం దుర్మార్గమని అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ తీవ్రంగా విమర్శించారు. ఇది ఎన్డీయే ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనమని ఆరోపించారు. విమానయాన శాఖ మంత్రి మన రాష్ట్రానికి చెందిన వారే అయినప్పటికీ ముస్లింలకు అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకొని విజయవాడ నుంచి హజ్ యాత్ర కొనసాగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముస్లిం సామాజిక వర్గం పై అన్ని వైపుల నుండి దాడులు ఆంక్షలు ప్రతిబంధకాలు ముస్లిం సమాజం ఉవ్వెత్తున ఉద్యమించే సమయం ఆసన్న మైందని అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ అన్నారు.

# ఉద్యోగాల భర్తీకి తక్షణ నోటిఫికేషన్లు

**ఓయూలో తెలంగాణ జెఎసి ఆందోళన**

**హైదరాబాద్,మార్చి21(జై భీమ్ న్యూస్) :**

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. మెయిన్ లైబ్రరీ ఎదుట నిర్వహించిన నిరసన అనంతరం జేఏసీ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా చట్టబద్ధమైన జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో హామీ ఇచ్చిన ప్రకారం ఇప్పటివరకు 13 ఉద్యోగ భర్తీ నోటిఫికేషన్ విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. నోటిఫికేషన్లు ఇంకా విడుదల చేయొద్దని నిరుద్యోగులు కోరుతున్నారని డిప్యూటీ- సీఎం బట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సంవత్సరానికి రెండున్నర లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని దుయ్యబట్టారు . నోటిఫికేషన్లు విడుదల చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. వచ్చేనెల 1వ తేదీ లోపు నోటిఫికేషన్లు విడుదల చేయకపోతే వచ్చే నెలలో సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిరుద్యోగులతో భారీ సింహగర్జన నిర్వహించనున్నట్లు- తెలిపారు. అప్పటికి స్పందించకపోతే ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయం ముందు ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని ప్రకటించారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ అంశంపై చర్చించాలని అన్ని రాజకీయ పార్టీలను కోరారు.


# లండన్‌లో ఎన్నారైలతో చిరు భేటీ

**వారి ఆప్యాయతకు ముగ్ధుడైన చిరంజీవి**

**తన కుటుంబ సభ్యులతో ఉన్నట్లుగా ఉందని వెల్లడి**

**హైదరాబాద్,మార్చి21(జై భీమ్ న్యూస్):**

మెగాస్టార్ చిరంజీవికి మరో అరుదైన పురస్కారం లభించిన సంగతి తెలిసిందే. ప్రఖ్యాత లండన్ బ్రిడ్జ్ ఇండియా సంస్థ మెగాస్టార్ కు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించింది. అంతే కాకుండా యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్‌లో అక్కడి ఎంపీలు మినిస్టర్లు, ఇతర ఎన్నారైలు చిరంజీవిని సత్కరించారు. ఈ సందర్భంగా చిరంజీవి లండన్ లో ఉన్న తెలుగు వారితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. 'మీతో మాట్లాడుతుంటే నా కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్నట్టే ఉంది. మీరంతా ఎప్పుడో ఒక టైమ్ లో నా సినిమాలను లేదా పాటలను విని స్పందించే ఉంటారు. మీ మాటలు నా దాకా చేరుతూనే ఉన్నాయి. ప్రపంచంలో ఉన్న తెలుగు వాళ్లతో కలవాలని ఎప్పుడూ ఎదురు చూస్తుంటాను' అన్నారు. మీరందరూ నా అన్నదమ్ములు, అక్కా తమ్ముళ్ల లాంటి వారు. మీ అందరి ఇంటికి వచ్చి నా చెల్లెమ్మల చేతి వంటలు తినాలని ఉంది. ఆ అవకాశం ఎప్పుడు వస్తుందో తెలియదు. కచ్చితంగా ఆ అవకాశం త్వరలోనే రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-న్నాను. నాకు భేషజాలాలు లేవు. నేను సినిమాల్లో అనుకున్న స్థాయికి వచ్చాను. నా తమ్ముడు పవన్ కల్యాణ్ రాజకీయాల్లో నా ఆశలను కొనసాగిస్తున్నాడు. అతనికి మనందరి ప్రేమ అవసరం ఉంది. మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం' అంటూ చిరంజీవి చెప్పుకొచ్చారు. గత రెండు రోజులుగా చిరంజీవి యుకెలో పర్యటిస్తుండగా, తెలుగు వారితో, ఫ్యాన్స్‌తో ముచ్చటిస్తూ ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నారు. ఇక ఇదే సమయంలో ప్రధాని మోదీతో మాట్లాడిన విషయాలని కూడా గుర్తు చేసుకున్నారు.. పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన రోజు స్టేజిపై పవన్ మోదీని చిరంజీవి దగ్గరికి తీసుకెళ్లి మాట్లాడించడం మనం చూశాం. అందుకు సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అయ్యాయి. ఆ రోజు చిరు కళ్లలో సంతోషం మనం ఎన్ని వేల కోట్లు- ఇచ్చిన కొనలేనిది. ఇక అదే సందర్భంలో చిరంజీవి, పవన్ కళ్యాణ్ , మోదీ కలిసి మాట్లాడుకున్న విజువల్స్ వైరల్ అయ్యాయి. అయితే తాజాగా యూకే ఫ్యాన్స్ మీట్ లో చిరంజీవి ఆ రోజు మోదీ తనతో ఏం మాట్లాడారో వివరించారు. ఆ రోజు మోదీ గారు మాట్లాడిన మాటలు నాకు ఇంకా గుర్తు ఉన్నాను. ఎమ్మెల్యేగా పవన్ గెలిచి నా ఇంటికొచ్చిన వీడియో మోదీ చూశారట. తమ్ముడిని ఆహ్వానించి, ఆశీర్వదించిన తీరు ఆయన హృదయాన్ని తాకిందని, అది చూసి కన్నీళ్లు కూడా వచ్చాయని మోదీ చెప్పారని చిరంజీవి స్పష్టం చేశారు. అన్నదమ్ములు ఎలా ఉండాలో మీరు చూపించారని ఆయన మెచ్చుకున్నారు అంటూ మెగాస్టార్ తెలిపారు. ఈ విషయాన్ని గతంలో సోషల్ మీడియాలో పంచుకున్న చిరంజీవి ఇప్పుడు యూకే ఫ్యాన్స్ ముందు చెప్పారు.



# కామ్రేడ్స్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 94వ వర్ధంతి సభలను విజయవంతం చేయండి

**హిందు మతోన్మాద, బ్రాహ్మణీయ ఆధిపత్యానికి వ్యతిరేకంగా పోరాడుదాం**

**ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనిరింగ్ కళాశాల ప్రొఫెసర్ మారేడు వెంకట దాస్**



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

ఈ నెల 23న కామ్రేడ్స్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23 నుండి 29వరకు నిర్వహించ తలపెట్టిన కామ్రేడ్స్ భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల వర్ధంతి వారోత్సవాల గోడ పత్రికను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ యొక్క గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ మారేడు వెంకట దాస్ మాట్లాడుతూ డెబ్బైయ్ ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ఉచిత విద్య, వైద్యం అందించలేని స్థితిలో ఉన్న భారతదేశం ఉన్నదని, మోడీషా నాయకత్వంలో విదేశీ కార్పొరేట్ బహుళ జాతీ కంపెనీలకు అడవులను, ఖనిజాలను ధారదాత్తం చేస్తున్నారని, కామ్రేడ్స్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల ఉరిశిక్ష అమలు క్రమంలో వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం అనేది తెల్ల దొరలు పోయి నల్ల దొరలు వస్తారని వచ్చిన స్వాతంత్రం వట్టి బూటకపు స్వాతంత్రం అని వరన్నారని పేర్కొన్నారు. భారతదేశం ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ ప్రజలకు అందాల్సిన రాజ్యాంగ ఫలాలు వారికీ అందడం లేదని, ఈ దేశంలో సంపన్నులు అధిక సంపన్నులుగా పేదలు నిరుపేదలుగా మారుతున్న క్రమంలో ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, విద్యార్థులు, మహిళలు రాజ్యాంగ బద్దంగా వారి హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో ఆర్య బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఆర్థిక ,రాజకీయ, సామాజిక రిజర్వేషన్ల కల్పించాలని వారన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ శ్రావణ్ మాట్లాడుతూ కామ్రేడ్స్ భగత్ సింగ్,రాజు గురు, సుఖే దేవ్ ల పోరాట స్ఫూర్తిని అందిపుచ్చుకుని నూతన జాతీయ విద్యా విధానం -2020కి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని, అలాగే ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసేలా ప్రభుత్వాలపై పోరాటం చేయాల్సిన బాధ్యత ఈ దేశ యువతగా, విద్యార్థులుగా మనందరిపై ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ రాష్ట్ర కో కన్వీనర్ గణేష్, సభ్యులు అరుణ్, అనూష, కృష్ణ, ప్రవీణ్, సాయిరామ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉవ్వెత్తున కొనసాగుతున్న మహిళ ఇంజనీరింగ్ కళాశాల ఉత్సవాలు






**కలల రంగుల ప్రపంచానికి దీటుగా పరితపించే కార్యక్రమాలు**

**కార్యక్రమాలతో మారుమోగిన చేయు ఆడిటోరియం**

**రూబీ జస్ట్ ప్రత్యేకతను ఘనపరిచిన మహిళా ఇంజనీరింగ్ కళాశాల**

**కెయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రూబీ జెస్ట్ 2025 ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు ఘనంగా జరిగిన థిమ్ డే వేడుకలు**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

2025 మార్చి 21న రూబీ జెస్ట్ మహోత్సవం రెండవ రోజుగా గుర్తించబడింది. శుక్రవారం జరిగిన థిమ్ దే వేడుకలను ప్రోగ్రాం కన్వీనర్ కె. సాయి తరుణ్, ఆర్గనైజర్ల ఆధ్వర్యములో యూనివర్సిటీ ఆడిటరియంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఉత్సవాలను ప్రారంభించారు. శుక్రవారం కార్యక్రమానికి ఫైనల్ ఇయర్ విద్యార్థిని మల్యాల జహన్నవి సంవిధాన కర్తగా వ్యవహారించారు. ఈ వేడుకల్లో కేరళ సాంప్రదాయ దుస్తులు ధరించి అధ్యాపకుల చేసిన రాంప్ వాక్ అందరినీ ఆకట్టుకుంది. అంతే కాకుండా వారు ఇచ్చిన సోలో, గ్రూప్ నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతీయ స్థాయిలో ఉన్న వివిధ ప్రాంతాల, సాంప్రదాయ నృత్య రీతులవారు ధరించే దుస్తులను ధరించి కళాశాల విద్యార్థినీలు చేసిన రాంప్ వాక్ ప్రత్యక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థినీలు చేసిన వివిధ ప్రాంతీయ నృత్య ప్రదర్శనలు మన భిన్నత్వంలో ఏకత్వం కలిగిన జాతి సమైఖ్యతను ప్రతీ ఒక్కరి హృదయాల్లో ప్రతిష్టించే ప్రదర్శన ఒక విధమైన తన్మాయత్వాన్ని కలిగించింది. ఈ రూబీ జెస్ట్-2025 థిమ్ డే చూపరుల మనస్సులో గొప్ప అనుభూతిని కలిగించింది. దాదాపుగా ఇరవై రకాల ప్రత్యేకతను కలిగి ఉన్న ప్రదర్శనలు ఇవ్వడం ఒక అద్భుతమైన సందర్భం అని చెప్పొచ్చు.. ప్రతీ ప్రదర్శనా అంశానికి అంశానికి మధ్యలో కళాశాల లోని 1200 మంది విద్యార్థినీల పేర్లు బ్రాంచ్ ల వారిగా చిట్టీలు రాసి ఉన్న డబ్బాల్లో నుండి ఒక చిట్టిని లక్కీ డిప్ డ్రా తీసి విజేతలకు బహుమతులు ఇవ్వడం జరిగింది. దాదాపుగా ఇరవై మంది విద్యార్థినీలు పాల్గొని చేసిన రాంప్ వాక్ ప్రదర్శనలో తుది విజేత గా ఈ. సి. ఈ విభాగం, బి. టెక్ ప్రథమ సంవత్సరముకు చెందిన ఆర్. సుదూప్తి అనే విద్యార్థిని కె. యు.మహిళా ఇంజనీరింగ్ కళాశాల-మిస్ యుసిఈటి (డబ్ల్యూ) గా గెలుపొందారు. అధ్యాపకుల ఆధ్వర్యంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్, అకాడమిక్ కో-ఆర్డినేటర్ వేణుగోపాల్ రెడ్డి కిరీటం అలంకరణ చేసి బహుమతిని అందజేశారు. అంతే కాకుండా ఈ రెండవ రోజు థిమ్ డే విజయవంతంగా పూర్తి కావడానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎన్ వీణ ,వాణిశ్రీ ,స్వప్న, వెంకటేష్, సురేందర్, బొల్లం కిరణ్ కుమార్ ,యశస్విని ,సాహితీ, దీప్తి ,శ్రీజ ,రచన ,వైష్ణవి, జి.కిషన్, ఏ శ్రీనివాస్, రమాజ్యోతి ,శ్రీవిద్య ,మమతా, డాక్టర్ ఎస్ .జోష్ణ అనూష, రాజ్ కుమార్, విష్ణువర్ధన్, దేవేందర్, నాన్ టీచింగ్ సూపర్డెంట్ వీరు నాయక్, మల్లేశం ,జగన్ ,సంజయ్, యాదగిరి ,ఫిరోజ్, సుమన్, లావణ్య ,చైతన్య, జ్యోతి ,తిరుమల్ సింగ్, నాగరాజు ,తాజుద్దీన్ బాబా, మమత ,సుజాత, ప్రమీల, మరియు ఈ కార్యక్రమానికి విద్యార్థిని కోఆర్డినేటర్స్ పోలు అక్షిత(సి.యస్.ఈ), పద్మజ (ఐ.టీ), రిష్మిత (ఈ.సి.ఈ), గంగోత్రి (ఈ.ఈ.ఈ) దాదాపు 1200 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.



# తెలంగాణ పరువును ఢిల్లీ బజారులో పెట్టారు

**మీరు..మీ కుటుంబం కలసి రాష్ట్ర పరువు తీసారు**

**మండలిలో కవితకు సీతకు ఘాటు సమాధానం**

**హైదరాబాద్,మార్చి21(జై భీమ్ న్యూస్):**

శాసన మండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వర్సెస్ మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం జరిగింది. ముఖ్యమంత్రి రాష్ట్రం పరువు తీస్తున్నారని కవిత చేసిన వ్యాఖ్యలకు మంత్రి సీతక్క ఘాటుగా స్పందించింది. రాష్ట్ర పరువు తీసింది ఎవరని ఎదురు ప్రశ్నించారు. మీ కుటుంబమే రాష్ట్ర పరువు తీసింది.. మాకు డిల్లీ వ్యాపారాలు తెలియవు.. ఢిల్లీ వ్యాపారాలతో రాష్ట్రం పరువు తీసింది మీరు, మీ కుటుంబం అని మండిపడింది. కాంగ్రెస్ పార్టీది త్యాగాల చరిత్ర.. కరప్షన్ కి కేర్ ఆఫ్ అడ్రస్ బీఆర్ఎస్.. మహిళలకు అడుగడుగున అన్యాయం చేసింది టీ-ఆర్ఎస్.. మొదటి ఐదు సంవత్సరాల్లో మంత్రి పదవిలో మహిళలు లేరు, మహిళా కమిషన్ కి సభ్యులు లేరు.. మహిళలు పొదుపు చేసుకున్న 1800 కోట్ల అభయ హస్తం నిధులు ఇవ్వలేదు.. పావలా వడ్డీ ఇవ్వలేదు.. మహిళ సంఘాలకు ఇవ్వాల్సిన రూ. 3700 కోట్ల వడ్డీలు చెల్లించలేదు అని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేసారు. తెలంగాణను మీరు సస్యశ్యామలం చేస్తే, రైతులు ఎందుకు ఇబ్బందులు పడ్డారని మంత్రి సీతక్క ప్రశ్నించింది. మేము పంట కాలువలు మూసివేసినట్లు-గా టీ-ఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుంది.. బీఆర్ఎస్ పార్టీ డీఎన్ఏ లోనే కరప్షన్ ఉంది.. ఇష్టానుసారంగా ఎస్టిమేషన్స్ పెంచి దోచుకుతున్నారు.. మీరు నోటిఫికేషన్లు ఇస్తే నియామకాలను ఎవరు అడ్డుకున్నారు అని అడిగారు. మీరు చేయలేని ఉద్యోగాల భర్తీ మేం చేస్తున్నాం.. 59 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం.. మీరు అన్ని చేస్తే ప్రజలు ఎందుకు ఓడిస్తారు.. టీ-ఆర్ఎస్ పెద్దలు ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపింది. మీరు బంఫర్ మెజారిటీ-తో అధికారంలోకి రాలేదు.. మీరు మొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 63 సీట్లతో వచ్చారు అని తెలిపింది. మేము 65 సీట్లతో అధికారులకు వచ్చాం.. 10 ఏళ్లలో ఎన్ని ఇండ్లు ఇచ్చారని అడిగింది. ప్రజలకు ఇండ్లు ఇవ్వలేదు కాబట్టి మిమ్మల్ని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టారు.. మేము వచ్చి 15 నెలలు అయింది.. అప్పుడే అన్ని కావాలన్నట్టు-గా అక్కసు వేల కక్కుతున్నారు అని మండిపడింది. అయితే, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణాలు అర్పించారు.. వారి పేరు స్కీమ్స్ కి పెడితే ఎందుకంత కడుపు మంట అని ఎమ్మెల్సీ కవితను మంత్రి సీతక్క ప్రశ్నించింది. మీరు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇవ్వలేదు.. ఎన్నో హామీలు తుంగలో తొక్కారు.. రాష్ట్రం పరువు తీసింది మీరే.. తప్పుడు ప్రచారం చేయొద్దు.. ఎఫ్ఆర్బీఎం నిబంధనలకు విరుద్ధంగా అప్పల కోసమే కార్పొరేషన్లను ఏర్పాటు- చేశారు.. మీరు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు.

# ప్రజాస్వామ్యానికి రక్షణ సంకీర్ణ ప్రభుత్వాలే







**ప్రజా స్వామ్యాన్ని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే... విశ్రాంత ఆచార్యులు జి.హరగోపాల్.**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

సంకీర్ణ ప్రభుత్వాల ద్వారానే ప్రజల హక్కులకు, ప్రజాస్వామ్యానికి రక్షణకల్పిస్తాయని ప్రొఫెసర్ అన్నారు.జి.హరగోపాల్ దేశంలోని విభిన్న జాతులు, కులాలు,మతాలు, బహుళ సంస్కృతి, సాంప్రదాయాలతో కలిసిమెలిసి జీవిస్తున్న ప్రజల హక్కులకు, ప్రజాస్వామ్యానికి రక్షణ కేవలం సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటు ద్వారానే సాధ్యమని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు.శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ సెనేట్ హాల్ లో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "భారత సమాజంలో సంకీర్ణ ప్రభుత్వాలు ప్రజాస్వామ్యం" అనే అంశంపై జాతీయ సెమినార్ రాజానీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ జాతీయ సదస్సుకు ప్రొఫెసర్ జి. హరగోపాల్ కీలకోపన్యాసం చేసి మాట్లాడుతూ నిత్యం. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజల జీవితాల్లో మెరుగైన మార్పులు తెచ్చి సమాజాన్ని శాస్త్రీయంగా విశ్లేషిస్తూ ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడమే రాజకీయ పార్టీల ప్రధాన కర్తవ్యంగా ఉండాలన్నారు. చైతన్యయుతమైన ప్రజలు లేకపోతే ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. నేటి రాజకీయ పార్టీలు కార్పొరేట్ శక్తుల ధన ప్రలోభాలకులోనై ఓటర్లను ప్రభావితం చేయటం ప్రజాస్వామ్య ఉనికికి ప్రమాదకరమన్నారు. "ఒకే దేశం "ఒకే ఎన్నిక" భిన్నత్వంలో ఏకత్వంతో కూడిన భారతీయ సమాజానికి నష్టకరమన్నారు. రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలు ఓటర్లను ఆకర్షించడానికి ఉపయోగపడుతున్నప్పటికి వాటి అమలులో మాత్రం చిత్తశుద్ధి లోపిస్తోదన్నారు. 1960 దశకం చివరి నుండి దేశంలో ప్రభుత్వాల ఏర్పాటులో ప్రాంతీయ పార్టీల ప్రభావం పెరిగిందన్నారు. 1991 నూతన ఆర్థిక పారిశ్రామిక విధానాలు, గ్లోబలైజేషన్ ప్రభావాలతో సమాజంలో మానవీయ సంబంధాలు కనుమరుగై, మార్కెట్ సంబంధాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సైన్స్ లాంటి కోర్సు లు మార్కెట్, కార్పొరేట్ శక్తుల లాంటి వాటిని అభివృద్ధి చేస్తూ బిల్ గేట్స్ లాంటి వాళ్ళను ఉత్పత్తి చేస్తే, అసంతృప్తికి లోనైనా వ్యక్తులు బిన్ లాడెన్ లాంటి వ్యక్తులతో ఉగ్రవాదానికి అవకాశం కల్పించింది. అలాంటి ఉగ్రవాద సంస్థలలో మార్పు తీసుకురావడానికి కార్పొరేట్ శక్తులతో ఏర్పడిన అసమాన సమాజాన్ని తొలగించడానికి, మానవీయ శాస్త్రాల ప్రాముఖ్యత ముఖ్యంగా రాజనీతి శాస్త్ర ప్రాముఖ్యత సైన్స్ శాస్త్రాల కంటే ఎక్కువ ప్రాముఖ్యత కలిగి ఉన్నదని పేర్కొన్నారు. నేటితరం విద్యార్థులు సమాజ అభివృద్ధి బాధ్యతను, ప్రశ్నించేతత్వాన్ని, ప్రజాస్వామిక లక్షణాలను పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుల్బర్గా యూనివర్సిటీ యాక్టింగ్ వి.సి. ప్రొఫెసర్ జి.శ్రీరాములు మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలతో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉంటాయని, ప్రజల అవసరాల కనుగుణమైన పాలనా అందిస్తేనే ప్రాంతీయ ప్రభుత్వాలకు, సంకీర్ణ ప్రభుత్వాలకు మనుగడ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా ప్రొఫెసర్ వి. రామచంద్రం (కెయు. రిజిస్ట్రార్), గౌరవ అతిథులుగా ప్రొఫెసర్ టి.మనోహర్( కెయూ ప్రిన్సిపాల్), ప్రొఫెసర్ జోష్ జార్జ్ (ముంబై యూనివర్సిటీ), డాక్టర్ జి.కృష్ణయ్య (బి.ఓ.ఎస్. రాజనీతి ' శాస్త్ర విభాగం)లు పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్సత్యనారాయణ, డాక్టర్ నాగరాజు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సంజీవ్, డాక్టర్ లలిత కుమారి, డాక్టర్ విజయ్, డాక్టర్ భాగ్యమ్మ, మరియు పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ కల ప్రశ్నార్థకమేనా !

మొదటి పేజీ తరువాయి

ఎన్నేసి పేపర్లు మూల్యాంకనం చేశారో ఆధారాలు వెల్లడించాల్సిన అవసరం ఉందన్నారు.టీజీపీఎస్సీ చైర్మన్ సీనియర్ ఐఏఎస్ అధికారైన బుర్ర వెంకటేశం ఆయా సబ్జెక్టు మూల్యాంకనలలో సొంత సబ్జెక్ట్స్ అర్హత కలిగిన మూల్యాంకనదారులనే జవాబు పత్రాల మూల్యాంకునకు ఉపయోగించారా లేదంటే ఇతరత్రా సబ్జెక్టు కలిగిన అర్హులను మూల్యాంగకనకోసం ఉపయోగించార అనేది వెలుగులోనికి రావాల్సి ఉందన్నారు. మూల్యాంకన దారుల విద్యార్హతలు మూల్యాంకన అనుభవ అర్హతలను ఏ అనుభవ లెక్కల ఆధారంగా పరిగణించారో వివరాలు వెల్లడించాల్సిన అవసరం ఉందన్నారు. మూల్యాంకన విధానమే కొంపముంచిందా అంటూ అభ్యర్థులు తలబాదుకుంటుండగా అభ్యర్థుల అనుమానాలను నివృత్తి పరచాల్సిన అధికారుల జవాబుదారితన ఎందుకు మరుగును పరుస్తూ దినదినానికి కనుమరుగైపోయెలా చేస్తున్నారన్నారు. నిజాయితీగా మూల్యాంకన కొనసాగించామని విశ్వాసంతో ఉన్నప్పుడు అత్యధిక మార్కులు సాధించిన ఆరువేల లోపు అభ్యర్థుల మార్కులకు అనుగుణంగా వివిధ 6 పేపర్లలో సాధించిన మార్కులు జవాబు పత్రాలను ఎందుకు వెబ్సైట్లో పొందుపరిచి నిజాయితీ కనపరచలేకపోతున్నారో తెలుపాలన్నారు. ప్రశ్నించేవారు లేకపోతే ఎంతకైనా దిగజారుతారా అనే పలురకాల అనుమానాలకు అధికారులు బలం చేకూరుస్తున్నట్లుగా వాళ్లమౌనం ఉందన్నారు. అత్యధిక స్కోరు సాధించిన అభ్యర్థుల వివరాలు వెల్లడించడానికి ఎందుకు వెనుకంజ వేస్తున్నారు అంటూ సూటిగా అడిగారు. 30 పైగా ఉన్నత న్యాయస్థానాల్లో గ్రూప్ వన్ పై కేసులు నడుస్తుండగా రెండు కాంటెంప్ట్ కేసుల ఆధారాలను పరిగణలోనికి తీసుకొని గత గ్రూప్ వన్ పరీక్షను రద్దు చేయడమే కాకుండా కొత్త నోటిఫికేషన్ విడుదల చేసి 503 పోస్టులకు గాను 60 పోస్టులు పెంచి నోటిఫికేషన్ ఇవ్వగా కొత్తగా అప్లై చేసుకునిన అభ్యర్థులు ఎంతమంది మెయిన్ రాత పరీక్షకు అర్హత సాధించారో అందులో ఎంత మంది అభ్యర్థులు అత్యున్నత మార్కులు సాధించారో వివరాలను వెల్లడించాల్సి ఉందన్నారు. దేశవ్యాప్తంగా సమాచార హక్కు చట్టం సెక్షన్ 6(1) సెక్షన్ 7(1) ఆక్ట్ ప్రకారం ప్రభుత్వం తరఫున విడుదల చేయబడిన ఎలాంటి ఫలితాలు నైనా ఆధారాలతో సహా పబ్లిక్ డొమైన్లో పొందుపరచాల్సి ఉండగా ఆధారాలను అన్నిటిని దాయడంలో ఆంతర్యమేందని ప్రశ్నించారు. ఎవరి మానాన వాళ్లు మోసాలకు పాల్పడితే ఆధారాలకు నిజాయితీ ఎలా వర్తిస్తుందన్నారు. ప్రధానంగా గ్రూప్ వన్ లో బహుజనుల రిజర్వేషన్లను మరుగున చేయడం కోసమే ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలను పక్కనపెట్టి త్వరితగతిన మెయిన్ రాథా పరీక్ష ఫలితాలను విడుదల చేశారన్నారు. టీజీపీఎస్సీ చైర్మన్ తో పాటు సభ్యులు పూర్తిస్థాయిలో అనర్హులను నియమించిన ప్రభుత్వం చిత్తశుద్ధిని ఎలా ప్రదర్శించినట్లు అవుతుందని అడిగారు. చైర్మన్ ఎంపికకు గ్రూప్ వన్ మెయిన్ రాత పరీక్షను ముడిపెట్టి ఐఏఎస్ అధికారిని నియమించడం వల్ల టీజీపీఎస్సీ నియమాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘించినట్లుగా స్పష్టంగా వెల్లడవుతుందన్నారు.మధ్యస్థంగా సభ్యుల నియమకానికి నోటిఫికేషన్ విడుదల చేసి ఇప్పటివరకు సభ్యులను నింపకుండా అర్హత లేని సభ్యులతో గ్రూప్ వన్ లాంటి దేశ స్థాయి నియామకాన్ని సారూప్యతతో కూడిన ఫలితాన్ని తెప్పిస్తామని తెలంగాణ ప్రజలను ఎలా నమ్మిస్తారన్నారు. ప్రస్తుతం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో ఉన్నటువంటి సభ్యుల అర్హతలు ఏ కోటాలో నియమించారో ప్రభుత్వానికే క్లారిటీ లేదన్నారు. దీని పూర్తి ఉదంతాన్ని పరిగణలోకి తీసుకుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభాసుపాలయ్యే ఆస్కారం లేకపోలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పలు అనుమానాలకు తావిస్తున్న రిజర్వేషన్ల వాటాను ఎలా భర్తీ చేస్తారో ప్రభుత్వం దగ్గర ఏమాత్రం క్లారిటీ లేదన్నారు. గ్రూప్ వన్ రాత పరీక్ష ఆధారాలను ఎంత దాస్తే అంత అనుమానాలు ఎక్కువగా పెరిగిపోతాయన్న సంగతిని చైర్మన్ తో పాటు సభ్యులు, మంత్రులు ,ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం పసిగట్టలేకపోతుందన్నారు. మెయిన్ రాత పరీక్ష కోసం కేటాయించిన సిలబస్ లో 30 కి పైగా ప్రశ్నలు పొరపాటుగా వచ్చినాయని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తుండగా అధికారులు మాత్రం మూడు ప్రశ్నలు మాత్రమే పొరపాటుగా వచ్చాయని తెలపడంలో ఆంతర్యం ఏంటని అడిగారు. ప్రశ్న పత్రాలు సిద్ధపరచిన అధికారుల అనుభవ వివరాలను తెలంగాణ సమాజానికి తెలుపగల దమ్ము టీజీపీఎస్సీ శాఖకు గాని ప్రభుత్వానికి గాని ఉందా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రధానంగా మారుమోగిపోతున్న ఒకే ఒక అంశం గ్రూప్ వన్ ఫలితాల్లో అవకతవకలు దొర్లాయని బాహాటంగా చర్చించుకుంటున్నారన్నారు. ఇటు ప్రభుత్వం అటు డీజీపీఎస్సీ అధికారుల మౌనం వెనకాల రహస్య మోసం ఏందంటూ ప్రశ్నించారు. సమాధానకర్తలుగా, జవాబుదారులుగా వ్యవహరించాల్సిన అధికార యంత్రాంగం,ప్రభుత్వ యంత్రాంగం మౌన ప్రదర్శనను కొనసాగిస్తే దేనికి మంచిదో తెలంగాణ సమాజానికి గ్రూప్ వన్ అభ్యర్థులకు తెలుపాలన్నారు. తెలంగాణ ప్రజలకు నిరాధారమైన సేవలను అందించడంలో ప్రభుత్వం కనపరిచే విధివిధానాలే ప్రధానంగా పరిగణలోకి తీసుకోవాల్సి వస్తాయన్నారు. గ్రూప్ వన్ ఫలితాల ఆధారాలను తెలంగాణ సమాజానికి కనువిప్పు కలిగేలా వెల్లడిస్తూ నిజాయితీని ప్రదర్శించండంటూ ప్రభుత్వ యంత్రాంగానికి,అధికార యంత్రం గానికి గుర్తుకుచేశారు.

# హనీట్రాప్ వ్యవహారంపై దుమారం

**కర్నాటక అసెంబ్లీలో వాడీవేడి చర్చ**
**సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్**
**18మంది బిజెపి ఎమ్మెల్యేలపై ఆరు నెలల సస్పెన్షన్**

**బెంగళూరు,మార్చి21(జై భీమ్ న్యూస్):**

కర్ణాటకలో మంత్రులు సహా అనేక మంది ముఖ్యనేతలే లక్ష్యంగా కొనసాగుతోన్న 'హనీ ట్రాప్'వ్యవహారం తీవ్ర దుమారం రేపుతోంది. జాతీయ స్థాయి నేతలు సహా 48 మంది రాజకీయ నాయకులు ఇందులో బాధితులుగా ఉన్నారంటూ ఓ మంత్రి చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. దీనిపై శుక్రవారం కర్ణాటక అసెంబ్లీ దద్దరిల్లింది. సమావేశాల వేళ ప్రతిపక్ష భాజపా నేతలు ఈ అంశాన్ని లేవనెత్తడంతో తీవ్ర గందరగోళ వాతావరణం నెలకొంది. దాంతో సభా కార్యక్రమాలకు అడ్డుపడిన 18 మంది భాజపా ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ విధిస్తూ తీర్మానం చేశారు. ఆరు నెలల పాటు వారిపై సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు స్పీకర్ వెల్లడించారు. సస్పెన్షన్ ఉత్తర్వుల ప్రకారం.. వేటుకు గురైన సభ్యులు అసెంబ్లీ హాల్, లాబీ, గ్యాలరీలోకి ప్రవేశించకూడదు. వారు ఏ స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో పాల్గొనకూడదు. అసెంబ్లీ ఎజెండాలో వారి పేర్లతో ఎలాంటి అంశం లిస్ట్ కాకూడదు. ఈ సమయంలో వారికి రోజూవారీ భత్యాలు కూడా అందవు. ఇక సస్పెండైన ఎమ్మెల్యేలను మార్షల్స్ బలవంతంగా బయటకు తరలించారు. దీనిపై బిజెపి తీవ్రంగా స్పందించింది. విచారణ కోరితే సస్పెన్షన్ వేటు వేయడం, అదికూడా ఆరునెలలు వేయడం దారుణమన్నారు. సిద్దరామయ్య నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ప్రభుత్వం నిజాలు దాస్తోందని విమర్శించారు. సంచలనంగా మారిన 'హనీ ట్రాప్' వ్యవహారాన్ని శుక్రవారం సభలో భాజపా నేతలు లేవనెత్తారు. దీనిపై సీబీఐ దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ.. స్పీకర్ వద్దకు వెళ్లి నిరసన తెలిపారు. భాజపా నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై.. దర్యాప్తు ప్రారంభమైతే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు- తేలినా వారిపై కఠినచర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రానికి చెందిన అనేకమంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకు పోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీవల అసెంబ్లీలో పేర్కొనడం తీవ్ర చర్చనీయాం శమైంది. తనకు తెలిసినంతవరకు కనీసం 48 మంది ఇందులో బాధితులుగా ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదన్నారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు ఈ బాధితుల్లో ఉన్నారన్నారు. అంతకుముందు ఇదే అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ.. ఒక మంత్రిపై రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనన్నారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది వీటిని వాడుకుంటున్నారని పేర్కొన్నారు.

# బొగ్గు ఉత్పత్తిలో గణనీయమైన ప్రగతి

**వందకోట్ల టన్నుల మైలురాయిని దాటిన భారత్**
**ఇంధనశక్తిలో స్వావలంబనకు నిదర్శనమన్న మోడీ**

**న్యూఢిల్లీ,మార్చి21(జై భీమ్ న్యూస్):**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తిలో 100 కోట్ల టన్నుల మైలురాయిని భారత్ దాటింది. ఇది దేశానికి గర్వ కారణమని ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అభివర్ణించారు. ఇంధన శక్తి భద్రత, స్వావలంబన విషయంలో దేశం నిబద్ధతకు ఇది సూచిక అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. విద్యుత్ ఉత్పత్తిలోను, పలు పరిశ్రమల్లో ఇంధనంగా ప్రధానంగా ఉపయోగిస్తుండే బొగ్గు ప్రపంచ ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థకు ప్రధాన ఇంధన వనరుగా ఉంటున్నది. భారత్ 2023-24 సంవత్సరంలో 997.83 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల టన్నుల మేరకు బొగ్గు ఉత్పత్తి చేయడాన్ని 'భారత్‌కు గర్వకారణం'గా ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'ఎక్స్' పోస్ట్‌లో అభివర్ణించారు. '100 కోట్ల టన్నుల మైలురాయిని దాటడం గణనీయమైన విజయం. ఇంధన శక్తి భద్రత, ఆర్థిక వృద్ధి, స్వావలంబన పట్ల మన నిబద్ధతకుఇది ప్రతీక' అని ఆయన పేర్కొన్నారు. ఈ రంగంతో సంబంధం ఉన్న వారందరి అంకితభావాన్ని, గట్టి కృషిని ఇది ప్రతిబింబిస్తోందని మోడీ తెలిపారు. ఈ విజయం గురించి ప్రకటనతో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమంలో చేసిన పోస్ట్‌పై ప్రధాని మోడీ ఆ వ్యాఖ్య చేశారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సమర్థ విధానాలతో భారత్ ఉత్పత్తిని హెచ్చించడమే కాకుండా సుస్థిర, బాధ్యతాయుత గనుల తవ్వకం జరిగేలా చూసిందని మంత్రి తెలిపారు.'ఈ విజయం పెరుగుతున్న మన విద్యుత్ డిమాండ్లను తీరుస్తుంది, ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది, ప్రతి భారతీయునికి సముజ్వల భవిష్యత్తును సాధ్యం చేస్తుంది' అని కిషన్ రెడ్డి సూచించారు, ప్రధాని నరేంద్ర మోడీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారత్ ప్రపంచ ఇంధన శక్తిలో అగ్రగామి దిశగా పయనిస్తోందని ఆయన అన్నారు. ఈ మైలురాయి సాధనలో బొగ్గు రంగంలో శ్రామిక శక్తి కృషిని కూడా కిషన్ రెడ్డి శ్లాఘించారు. 202425 ఆర్థిక సంవత్సరానికి బొగ్గు మంత్రిత్వశాఖ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 108 కోట్ల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యం.

# ఢిల్లీ హైకోర్టు జడ్జి వర్మ నివాసంలో నోట్ల కట్టలు

**అగ్నిప్రమాద సమయంలో గుర్తించిన సిబ్బంది**
**ఐటి అధికారులకు సమాచారం ఇచ్చి కట్టలు స్వాధీనం**
**ఆలస్యంగా వెలుగుచూసిన ఘటనపై కొలీజియం విచారణ**

న్యూఢిల్లీ : ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ అధికార నివాసంలో నోట్లకట్టలు వెలుగు చూడడం కలకలం రేపుతోంది. ఈ క్రమంలో ఆయనను బదిలీ చేయడంతో పాటు అంతర్గత విచారణకు కొలీజియం నిర్ణయించింది. అగ్ని ప్రమాదం సమయంలో వెలుగు చూసినట్లుగా పేర్కొంటున్న భారీ నోట్ల కట్టల ఘటనపై సుప్రీం కోర్టు కొలీజియం శుక్రవారం ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించింది. జస్టిస్ వర్మ నివాసంలో భారీ అగ్ని ప్రమాదం దరిమిలా భారీగా నగదు కట్టలు బహిర్గత కావడం గురించి ప్రభుత్వ అధికారులు కొందరు సమాచారం అందజేసిన తరువాత సర్వోన్నత న్యాయస్థానం కార్యోన్ముఖం అయినట్లు తెలుస్తోంది. జస్టిస్ వర్మను బదలీ చేయడమే కాకుండా ఆయనపై కఠిన చర్య తీసుకోవాలని కొలీజియంలోని సీనియర్ సభ్యులు కొందరు కోరినట్లు- తెలుస్తోంది. ఆయన రాజీనామాను కోరాలని, అందుకు నిరాకరిస్తే సర్వోన్నత న్యాయస్థానం తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత దర్యాప్తు ప్రారంభించాల ని వారు కోరినట్లు- తెలుస్తోంది. జస్టిస్ వర్మ నివాసంలో మార్చి 14న అగ్నిప్రమాదం జరగగా అగ్నిమాపక దళాలు మంటలను ఆర్పారు. అదే సమయంలో వర్మ నివాసంలో భారీగా నడదును గుర్తించి, ఐటి అధికారులకు సమాచారం ఇచ్చారు. అయితే ప్రమాద సమయంలో వర్మ నగరంలో లేరు. ఈ క్రమంలో ఆరోపణలు రావడంతో కొలీజియం విచారణ చేపట్టింది. యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేయాలనే సూచనలు కూడా వచ్చాయి. ఆ దర్యాప్తు సుప్రీం కోర్టు తీర్పుల్లో సూచించినట్లుగా అంతర్గత విచారణ కాదు. ఆ ఘటనపై ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నుంచి ప్రాథమిక నివేదికను కూడా సుప్రీం కోర్టు కొలీజియం కోరనుంది.. భారత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా సారథ్యంలోని కొలీజియం వెంటనే కార్యోన్ముఖమై తక్షణ సమావేశం నిర్వహించింది. జస్టిస్ వర్మను తొలుత పని చేసిన అలహాబాద్ హైకోర్టుకు బదలీ చేసే పక్రియకు కొలీజియం శ్రీకారం చుట్టినట్లు- తెలుస్తోంది. ప్రాథమిక దర్యాప్తు ప్రారంభించడం కేవలం ఒక చర్య అని, కొలీజియం ఈ విషయమై మరింతగా క్రియాశీలం కావచ్చునని తెలుస్తోంది. దేశ రాజధానిలో జస్టిస్ వర్మ అధికార నివాసంలో నగదు కట్టలు కనిపించడానికి సంబంధించిన వివాదం గురించి, ఆ దరిమిలా కొలీజియం సంప్రదింపుల గురించి తొలుత ఒక ప్రముఖ ఆంగ్ల దినపత్రిక తెలియజేసింది. కొలీజియం సిఫార్సును కేంద్రం ఆమోదించిన తదుపరి జస్టిస్ వర్మ ప్రతిపాదిత బదలీ చోటు చేసుకుంటుంది. కొలీజియం తన సిఫార్సును అధికారికంగా ఇంకా పంపవలసి ఉంది. జస్టిస్ వర్మ అధికార నివాసంలో మంటలను ఆర్పివేసేందుకు వెళ్లిన ఢిల్లీ అగ్నిమాపక శాఖ అధికారుల కంట పడినట్లుగా పేర్కొంటున్న అధికారిక నగదు మొత్తం ఇంకా తెలియరావలసి ఉంది. ఢిల్లీ హైకోర్టు వెబ్‌సైట్ సమాచారరం ప్రకారం, జస్టిస్ వర్మ 1992 ఆగస్టు 8న న్యాయవాదిగా నమోదు అయ్యారు. ఆయన 2014 అక్టోబర్ 13న అలహాబాద్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన 2016 ఫిబ్రవరి 1న అలహాబాద్ హైకోర్టు శాశ్వత న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన ఆ తరువాత 2021 అక్టోబర్ 11న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియుక్తుడయ్యారు. ఆయన ప్రస్తుతం అమ్మకం పన్ను, జిఎస్‌టి, కంపెనీ అప్పీళ్లు, ఇతర అప్పీళ్ల కేసులను పరిశీలిస్తున్న డివిజన్ బెంచ్‌కు సారథ్యం వహిస్తున్నారు. ఇది ఇలా ఉండగా, ఢిల్లీ హైకోర్టులో అత్యంత సీనియర్ న్యాయమూర్తుల్లో రెండవ స్థానంలో ఉన్న జస్టిస్ వర్మ శుక్రవారం కోర్టులో బాధ్యతలు నిర్వర్తించలేదు. ఆ విషయాన్ని హైకోర్టు మాస్టర్ న్యాయవాదులకు తెలియజేశారు. కాగా, సీనియర్ న్యాయవాది ఒకరు బెంచ్ ముందు ఈ అంశం ప్రస్తావించినప్పుడు ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి డికె ఉపాధ్యాయ బాధ, దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు.

# ప్రజాప్రతినిధులపై కేసులపై హైకోర్టు విచారణ

హైదరాబాద్ : ప్రజాప్రతినిధులపై కేసుల విచారణ పురోగతిపై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ అంశంపై హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం శుక్రవారం విచారించింది. మాజీ ఎంపీ హరిరామజోగయ్య దాఖలు చేసిన ప్రయోప్రయోజన వ్యాజ్యాన్ని కలిపి విచారణ జరిపింది. జగన్‌పై నమోదైన సీబీఐ, ఈడీ కేసులను వేగంగా విచారించాలని హరిరామజోగయ్య గతంలో ఫిర్యాదు చేశారు. తెలంగాణలోని వివిధ కోర్టుల్లో ప్రజాప్రతినిధులపై 309కి పైగా కేసులున్నాయని ఏఏజీ కోర్టుకు తెలిపారు. విచారణలో పురోగతిపై కౌంటర్ దాఖలకు సమయం కోరారు. విచారణ వేగవంతం చేయాలని హైకోర్టు ఆదేశించిందని హరిరామజోగయ్య తరఫు న్యాయవాది తెలిపారు. మార్చి 31వరకు ఉన్న కేసుల పురోగతి తెలపాలని ఏఏజీకి ఆదేశించిన ప్రత్యేక ధర్మాసనం.. అందుకు నాలుగు వారాల సమయం ఇచ్చింది.

# ఐపిఎల్ ప్రారంభోత్సవ వేడుకల్లో అలరించనున్న బాలీవుడ్ స్టార్స్



ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్–18 మరో రెండ్రోజుల్లో ప్రారంభం కానుంది. 22న మెగా టోర్నీ షురూ కానుండగా.. తొలిమ్యాచ్ జరిగే కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు బిసిసిఐ సన్నాహాలు చేస్తోంది. తొలి మ్యాచ్ ప్రారంభానికి ముందు బాలీవుడ్ స్టార్స్ సందడి చేయనున్నారు. ఆరంభ వేడుకల్లో అరిజిత్ సింగ్, శ్రేయా ఘోషల్ సంగీత ప్రదర్శనలు ఇవ్వనున్నారు. పంజాబ్ స్టార్ ర్యాపర్ కరన్ ఔజ్లా ప్రత్యేక షోతో పాటు బాలీవుడ్ స్టార్ సెలబ్రిటీలు సల్మాన్ ఖాన్, వరుణ్ ధావన్, కత్రినా కైఫ్, విక్కీ కౌషల్, త్రిప్తి దిమ్రి, మాధురీ దీక్షిత్, జాన్వీ కపూర్, శ్రద్ధా కపూర్, దిశా పటాని తదితర స్టార్స్ తమ విన్యాసాలతో అలరించనున్నారు. ఆరంభ వేడుకల్లో వీరంతా ప్రత్యేక ప్రదర్శనలు చేయ నున్నారు. స్టార్ ప్రదర్శనలతో పాటు, ఇతర కార్యక్ర మాలు కూడా అట్టహాసంగా నిర్వహించేందుకు బిసిసిఐ ఏర్పాట్లు చేయనుంది. 2025 ఐపిఎల్ సీజన్‌లో మొత్తం 74మ్యాచులు 65 రోజుల పాటు జరుగుతాయి. తొలి మ్యాచ్ మార్చి 22న డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్–రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా ప్రారంభం కానుంది.

## ఐపిఎల్‌లో రెండు కొత్త రూల్స్ బంతిపై లాలాజలం పూయవచ్చు



ఇండియన్ ప్రిమియర్ లీగ్(ఐపిఎల్) సీజన్–18 శనివారం నుంచి ప్రారంభం కానుంది. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు గురువారం 10జట్ల కెప్టెన్లలో బిసిసిఐ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో బిసిసిఐ బౌలర్లకు శుభవార్త తెలిపింది. లాలాజలం వాడకంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. అలాగే పలు కీలక నిర్ణయాలను కెప్టెన్లకు వివరించింది. కరోనా మహమ్మారి నేపథ్యంలో బంతిని మెరిసేందుకు లాలాజలం వాడడాన్ని ఐసిసి నిషేధించింది. బిసిసిఐ సైతం ఐపిఎల్‌లోనూ ఈ నిషేధాన్ని అమలు చేసింది. ప్రస్తుతం కరోనా ముప్పు ఏమీ లేదని.. నిషేధం ఎత్తివేసినా ఇబ్బంది లేదని బిసిసిఐ అధికారి ఒకరు తెలిపారు. అలాగే, కొత్తగా ఐపిఎల్ మ్యాచ్‌లో రెండో ఇన్నింగ్స్ 11వ ఓవర్ తర్వాత రెండోబాల్‌ను ఇవ్వనుంది. రాత్రిపూట జరిగే ఈ మ్యాచ్‌పై పడే మంచు ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఈ రూల్‌ని తీసుకువచ్చింది. అయితే, బంతి మార్పుపై అంపైర్ల నిర్ణయానికే వదిలివేసింది. బంతిని మారుస్తారా? లేదా? అన్నది అంపైర్లు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. మంచు ప్రభావం ఆధారంగా నిర్ణయం తీసుకోనున్నారు. ఈ రూల్ రాత్రి మ్యాచులకు మాత్రమే వర్తించనుంది. ఐపిఎల్ సీజన్–18 ఈ నెల 22న డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరిగే తొలిమ్యాచ్‌తో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరగనుంది. టోర్నీలో మొత్తం పది జట్లు పాల్గొంటాయి. 65 రోజులపాటు 13 వేదికల్లో 74 మ్యాచులు జరుగనున్నాయి. ఇందులో 70 లీగ్ మ్యాచులు, నాలుగు ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఉంటాయి. క్వాలిఫయర్–1, ఎలిమినేటర్ మ్యాచులకు హైదరా బాద్ ఆతిథ్యం ఇవ్వనుండగా.. క్వాలిఫయర్–2, ఫైనల్‌కు కోల్‌కతాలో జరగనున్నాయి. మే 25న ఐపిఎల్ సీజన్–18 టైటిల్ సంగ్రామం ఈడెన్ గార్డెన్‌లోనే జరగనుంది.

## ఐపీఎల్ అభిమానులకు బ్యాడ్ న్యూస్..




ఐపీఎల్ 2025 ప్రారంభ వేడుక మార్చి 22న ఈడెన్ గార్డెన్స్‌లో జరగనుంది. కానీ అభిమానులకు బ్యాడ్ న్యూస్ అని నివేదికలు చెబుతున్నాయి. ఐపీఎల్ తొలి మ్యాచ్ రద్దు కావొచ్చు. మార్చి 22న కోల్‌కతాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య ప్రారంభ మ్యాచ్‌కు ముందు ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ వేడుకను నిర్వహించనున్నారు. అయితే మ్యాచ్ రోజు నగరంలోని పలు ప్రాంతాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. పంజాబీ గాయకుడు కరణ్ ఔజ్లా, బాలీవుడ్ గాయని శ్రేయా ఘోషల్, బాలీవుడ్ నటి దిశా పటానీ ఖూా 2025 ప్రారంభ వేడుకలో ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ విషయాన్ని ఐపీఎల్ అధికారికంగా ప్రకటించింది. టాస్‌కు 1 గంట ముందు సాయంత్రం 6 గంటలకు వేడుక ప్రారంభమవుతుంది. అయితే వర్షం కురిసే అవకాశం ఉండటంతో అభిమానుల్లో ఆందోళన పెరిగింది. వర్షం పడితే మ్యాచ్ (కేకేఆర్ వర్సెస్ ఆర్‌సీబీ 1వ మ్యాచ్) మాత్రమే కాదు.. ఓపెనింగ్ వేడుక కూడా రద్దయ్యే ప్రమాదం ఉంది. కోల్‌కతాలోని వాతావరణ శాఖ మార్చి 20 నుంచి 22 వరకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. అంటే ఇక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాతావరణ వెబ్‌సైట్ ప్రకారం మార్చి 22న రోజంతా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉదయం 10 గంటలకు వర్షం కురిసే అవకాశం 70 శాతం కాగా, మ్యాచ్ జరిగే సమయానికి దాని సంభావ్యత 40 శాతానికి తగ్గుతుంది. కోల్‌కతాలో శనివారం వర్షం కురిసే అవకాశం ఉండటంతో మ్యాచ్ రద్దు లేదా ఓవర్లు కట్ అయ్యే ప్రమాదం ఉంది. మ్యాచ్‌కు ముందు వర్షం కురిస్తే మ్యాచ్ ప్రారంభమయ్యే వరకు వేచి చూడొచ్చు కానీ అలాంటి పరిస్థితుల్లో ప్రారంభోత్సవం నిర్వహించడం కష్టమే. మధ్యాహ్నం కూడా వర్షం కురిస్తే మైదానంలో వేడుకలకు సిబ్బంది శ్రమ రెట్టింపు అవుతుంది.

## ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారీ మార్పు!




ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) మూడో దశ ఈ ఏడాది జూన్‌లో ప్రారంభం కానుంది. దీనికి ముందు ఏప్రిల్‌లో ఈ అంశంపై ఐసిసి సమావేశం జరగబోతోంది. ఇందులో బోనస్ పాయింట్లు ఇచ్చే ప్రతిపాదనపై చర్చించవచ్చు. ఇప్పటివరకు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ రెండు దశలు పూర్తయ్యాయి. రెండో సీజన్ ఫైనల్ ఇంకా జరగనప్పటికీ టైటిల్ మ్యాచ్ ఏ జట్ల మధ్య జరగాలనేది ఖరారైంది. జూన్‌లో ఆస్ట్రేలియా–దక్షిణాఫ్రికా మధ్య ఔజ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. కాగా.. జూన్ నుంచి ప్రారంభం కానున్న కొత్త సీజన్ కోసం ఐసీసీ సన్నాహాలు ప్రారంభించింది. పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న జట్లకు కూడా ముందుకు వెళ్లేందుకు వీలుగా, ఏ జట్టుకైనా బోనస్ పాయింట్లు ఇవ్వవచ్చా అనే అంశాన్ని కూడా ఐసీసీ పరిశీలిస్తోంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) మూడో దశ ఈ ఏడాది జూన్‌లో ప్రారంభం కానుంది. దీనికి ముందు ఏప్రిల్‌లో ఈ అంశంపై ఐసిసి సమావేశం జరగబోతోంది. ఇందులో బోనస్ పాయింట్లు ఇచ్చే ప్రతిపాదనపై చర్చించవచ్చు. ఔజ మూడవ దశ అప్పుడు ప్రారంభమవుతుంది. జూన్‌లో భారత్–ఇంగ్లండ్ మధ్య ఐదు టెస్టుల సిరీస్ ఎప్పుడు జరగనుంది. ప్రస్తుతం టెస్టు మ్యాచ్‌లో గెలిచిన జట్టుకు 12 పాయింట్లు లభిస్తాయి. మ్యాచ్ టై అయితే, రెండు జట్లకు చెరో ఆరు పాయింట్లు, డ్రా అయితే నాలుగు పాయింట్లు ఇస్తారు. ఇంతలో ఒక జట్టు భారీ తేడాతో గెలిస్తే లేదా ఇన్నింగ్స్‌లో గెలిస్తే అది మునుపటిలా నిర్దేశించిన పాయింట్లను పొందడమే కాకుండా, బోనస్ పాయింట్లను కూడా ఇవ్వవచ్చని టెలిగ్రాఫ్‌ని ఉటంకిస్తూ ఒక ఖూ× నివేదిక పేర్కొంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యుటిసి)లో బోనస్ పాయింట్లు ఇవ్వాలనే డిమాండ్ 2019లో ప్రారంభమైనప్పుడు మొదట పెరిగింది. అప్పటి నుండి ఒక జట్టు తన ప్రత్యర్థిని ఇన్నింగ్స్ తేడాతో ఓడించినట్లయితే, అది అదనపు పాయింట్లను పొందాలనే వాదన ఉంది. ప్రస్తుతం పెద్ద, చిన్న విజయాల మధ్య తేడా లేదు. ఇది జట్లకు అదనపు అంచుని ఇవ్వదు. ఈ ప్రతిపాదన ఇంకా అధికారికంగా ఆమోదం పొందనప్పటికీ ఏప్రిల్‌లో జరిగే ఐసిసి సమావేశంలో సభ్యులందరూ అంగీకరిస్తే, జూన్‌లో ప్రారంభమయ్యే మొదటి టెస్ట్ సిరీస్ నుండి దీనిని అమలు చేయవచ్చని భావిస్తున్నారు. ముఖ్యంగా కొన్ని మ్యాచ్‌లు ఓడిపోయిన తర్వాత ఇన్నింగ్స్ తేడాతో మ్యాచ్‌ను గెలిస్తే, ఇది జట్లకు ముందుకు వెళ్లేందుకు మరో అవకాశం ఇస్తుంది.

## టి20 ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ల హవా..



అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) ప్రకటించిన తాజా టి20 ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్లు సత్తా చాటారు. యువ సంచలన బ్యాట్స్‌మెన్ అభిషేక్ శర్మ బ్యాట్స్‌మెన్ ర్యాకింగ్స్‌లో రెండోస్థానాన్ని నిలబెట్టుకోగా.. తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ టాప్–5లో చోటు దక్కించుకున్నాడు. ఐసిసి బుధవారం విడుదల చేసిన తాజా బ్యాటర్ల జాబితాలో తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ నాలుగు, ఐదో స్థానాల్లో ఉన్నారు. 856 రేటింగ్ పాయింట్లతో ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ ట్రావిస్ హెడ్ అగ్రస్థానంలో ఉన్నాడు. ఫిల్ సాల్ట్ (ఇంగ్లాండ్) 815 పాయింట్లతో మూడోస్థానంలో ఉన్నాడు. అభిషేక్ శర్మ 829, తిలక్ వర్మ 804, సూర్యకుమార్ ఖాతాల్లో 739 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. బౌలర్ల ర్యాకింగ్స్‌లో వెస్టిండీస్‌కు చెందిన అకిల్ హుస్సేన్ 707 పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. వరుణ్ చక్రవర్తి 706 పాయింట్లతో రెండోస్థానానికి ఎగబాకాడు. ఇంగ్లాండ్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ 705 పాయింట్లతో మూడోస్థానంలో ఉన్నాడు. వానిందు హసరంగా (శ్రీలంక) 700 పాయింట్లతో నాలుగు, ఆడమ్ జంపా (ఆస్ట్రేలియా) 694 పాయింట్లతో ఐదోస్థానంలో కొనసాగుతున్నాడు. టీమిండియా ప్లేయర్ రవి బిష్ణోరు 674 పాయింట్లతో ఆరోస్థానంలో ఉన్నాడు. జనవరి నుంచి ఫిబ్రవరి వరకు ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్ తర్వాత ఈ ఫార్మాట్‌లో మ్యాచులేమీ ఆడకపోవడంతో స్థానాలు మారలేదు.

## ఐపీఎల్ 2025 కోసం అంపైర్లను ప్రకటించిన బీసీసీఐ!



ఐపీఎల్ కొత్త సీజన్ కోసం అంపైర్ ప్యానెల్‌ను ప్రకటించారు. ఈసారి ఏడుగురు కొత్త భారతీయ అంపైర్లకు అవకాశం ఇచ్చారు. ఈ అంపైర్లలో స్వరూపానంద్ కన్నూర్, అభిజిత్ భట్టాచార్య, పరాశర్ జోషి, అనిష్ సహస్రబుద్ధే, కేయూర్ కేల్కర్, కౌశిక్ గాంధీ, అభిజిత్ బెంగ్రీ ఉన్నారు. వీరితో పాటు అనుభవజ్ఞులైన అంపైర్లు ఎస్. రవి, జఖ నందన్ ఖూా 2025లో అంపైర్ల మెంటార్‌లుగా నియమించబడ్డారు. ఖూా 2025 మార్చి 22 నుండి ప్రారంభమవుతుంది. మొదటి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ స్టేడియంలో ఖఖ= వర్సెస్ =జదీ మధ్య జరుగుతుంది. ఐపీఎల్ వంటి హై ప్రొఫైల్, ఒత్తిడితో కూడిన మ్యాచ్‌లలో కొత్త అంపైర్లకు ఇవ్వడం వల్ల వారికి విలువైన అనుభవం లభిస్తుందని బీసీసీఐ విశ్వసిస్తుంది. టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం.. తమిళనాడు మాజీ క్రికెటర్ కౌశిక్ గాంధీ ఈ ప్యానెల్‌లో చేర్చబడ్డారు. అతను 34 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. ఇది అంపైర్‌గా అతని రెండవ సీజన్ అవుతుంది. అయితే అతను ఇప్పటికే మహిళల అంతర్జాతీయ మ్యాచ్‌లు, మహిళల ప్రీమియర్ లీగ్‌లలో అంపైరింగ్ చేస్తున్నారు. అతని ప్రదర్శన ఆకట్టుకుంటుంది. ఈసారి అంతర్జాతీయ అంపైర్లలో శ్రీలంకకు చెందిన కుమార్ ధర్మసేన ఐపీఎల్ మ్యాచ్‌లలో అంపైరింగ్ చేయడం కనిపించదు. దీనితో పాటు ఐపీఎల్ 2024లో అంపైరింగ్ చేయనున్న అనిల్ చౌదరి కూడా ఈసారి కనిపించదు. అనిల్ చౌదరి టీవీ వ్యాఖ్యానం వైపు మొగ్గు చూపారు. ఇప్పుడు ఆయన కామెంటరీ బాక్స్‌లో కనిపిస్తారు. ఈసారి తన్మయ్ శ్రీవాస్తవ ఐపీఎల్‌లో అంపైరింగ్ చేయనున్నాడు. ఇటీవల యుపీసీఏ (ఉత్తరప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్) ఐపీఎల్ 2025లో తన్మయ్‌కు అంపైరింగ్ బాధ్యతను అప్పగించినట్లు ప్రకటించింది.

# డిడి అభిమానులు... పట్టుబట్టి సాధించారు



సోషల్ మీడియా ప్రభావం ఏ స్థాయిలో ఉందంటే ఏకంగా ఒక సినిమా ప్రమోషన్ ఎలా ఉండాలో సూచించే స్థాయికి వెళ్ళిపోయింది. మార్చి 28 మ్యాడ్ స్క్వేర్ విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. నిన్నటి దాకా పబ్లిసిటీ పోస్టర్ల మధ్యలో నితిన్ నార్నెని పెట్టి మిగిలిన ఇద్దరు సంగీత్ శోభన్, రామ్ నితిన్ కుడి ఎడమ వైపు వచ్చేలా డిజైన్ చేశారు. అయితే నితిన్ నార్నె జూనియర్ ఎన్టీఆర్ బావమరిది కాబట్టి ఆ ప్రాధాన్యం కనిపించేలా, ఫస్ట్ పార్ట్ సక్సెస్ లో కీలక పాత్ర పోషించిన డిడి అలియాస్ సంగీత్ శోభన్ ని సైడ్ చేశారని ట్విట్టర్ యువత నిరసన ప్రకటించింది. అక్కడితో ఆగకుండా ఎడిటింగ్ చేసి మరీ అతన్ని మధ్యలోకి తెచ్చింది. ఇది సితార టీమ్ కు చేరిపోయింది. ఇవాళ రిలీజ్ చేసిన పోస్టర్ సంగీత్ శోభన్ మధ్యలోకి వచ్చాడు. దీన్ని బట్టి డిడి ఫాలోయింగ్ యువతలో ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. తనదైన టైమింగ్ కామెడీని మ్యాడ్ లో అద్భుతంగా పోషించిన డిడి మిగిలిన వాళ్ళను డామినేట్ చేసిన మాట వాస్తవం. నితిన్ నార్నె ప్రాధాన్యం ఉండొచ్చు కానీ తెరమీద ఎక్కువ శాతం నవ్వులు పూయించింది మాత్రం సంగీత్ శోభనే. మ్యాడ్ స్క్వేర్ లోనూ ఈ ముగ్గురు అల్లరి ఓ రేంజ్ లో పేలబోతోందని ఇన్ సైడ్ టాక్. ముఖ్యంగా వన్ లైనర్లు థియేటర్లలో జనాలను కడుపుబ్బా నవ్వించేలా చేస్తాయని అంటున్నారు. ఒక రోజు ముందే ప్రీమియర్లు వేసే విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మ్యాడ్ కు ముందు రోజు మెయిన్ సెంటర్స్ లో స్పెషల్ షోలు వేశారు. అయితే మార్చి 27 ఎల్ 2 ఎంపురాన్, వీరధీర శూర పార్ట్ 2 ఉన్నాయి. రాబిన్ హుడ్ తో క్లాష్ ఉంది కాబట్టి ముందు రోజు రాత్రే షోలు వేస్తే పాజిటివ్ టాక్ పరంగా సోషల్ మీడియా ఉపయోగపడుతుంది. పైగా కోర్ట్ లాంటివి ఈ స్ట్రాటజీ ద్వారా బాగా లాభ పడ్డాయి. నిర్మాత నాగవంశీ దీనికి సంబంధించిన ప్రకటన ప్రీ రిలీజ్ ఈవెంట్ లో చేసే ఛాన్స్ ఉంది. మొత్తానికి అన్నయ్య సంతోష్ శోభన్ దక్కించుకోలేని పాపులారిటీ సంగీత్ శోభన్ సాధించడం విశేషమే.

# పవన్ కళ్యాణ్ కాదు జూనియర్ ఎన్టీఆరే



టాలీవుడ్ లో ప్రస్తుతమున్న వాటిలో మోస్ట్ ప్రామిసింగ్ ప్రొడక్షన్ హౌసెస్ గా చెప్పుకునే వాటిలో సితార ఎంటర్ టైన్మెంట్స్ ముందు వరుసలో ఉంది. వేగంగా సినిమాలు తీయడమే కాదు సక్సెస్ రేట్ కూడా ఘనంగా కొనసాగిస్తున్న ఈ నిర్మాణ సంస్థను నిర్మాత నాగవంశీ నడిపిస్తున్న తీరు వరస హిట్లను ఇస్తోంది. మార్చి 28 మ్యాడ్ స్క్వేర్ రాబోతోంది. రాబిన్ హుడ్, ఎల్2 ఎంపురాన్, వీరధీరశూర పార్ట్ 2తో పోటీ చాలా టఫ్ ఉన్నప్పటికీ కంటెంట్ మీద నమ్మకంతో ముందుకెళ్లిపోతున్నారు. ఈ నేపథ్యంలో మీడియా జర్నలిస్టులతో కాకుండా సినిమాలో నటించిన హీరోతో వెరైటీ ఇంటర్వ్యూ చేశారు. అందులో కొన్ని ముఖ్యమైన విషయాలున్నాయి. సితార 50వ సినిమాకు దగ్గరలో ఉంది. ఏ బ్యానర్ కైనా ఇది చాలా ప్రతిష్టాత్మకమైన నెంబర్. అందుకే బడ్జెట్ లెక్కలు వేసుకోకుండా క్రేజీ మూవీ తీయాలని ప్లాన్ చేసుకుంటారు. ఇదే ప్రస్తావన సంగీత్ శోభన్ తీసుకొచ్చాడు. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్ ఈ ఇద్దరితో ఒకరితో మాత్రమే 50వ మూవీ తీయాల్సి వస్తే ఎవరిని ఎంచుకుంటారనేది ప్రశ్న. దానికి నాగవంశీ సమాధానమిస్తూ పవన్ ఉన్న స్థాయికి ఇకపై రాష్ట్రానికి దేశానికి ఏం చేస్తారు, ఇంకా పెద్ద పొజిషన్లకు ఎప్పుడు వెళ్తారు అని కోరుకోవాలి తప్పించి సినిమా తీయాలని కాదని, అలా ఛాయస్ పెట్టుకుంటే తారక్ కే ప్రాధాన్యం అంటూ కుండ బద్దలు కొట్టారు. నాగవంశీ చెప్పింది చాలా ప్రాక్టికల్ యాంగిల్. ఎందుకంటే పవన్ బాలన్స్ ఉన్న మూడు సినిమాలకు డేట్లు ఇవ్వడానికే టైం చాలక ఇబ్బంది పడుతున్నారు. అలాంటప్పుడు కొత్త కమిట్ మెంట్స్ అంటే జరగని పని. పైగా ఇప్పుడున్న పరిస్థితుల్లో పని భారం చాలా ఎక్కువగా ఉంది.



# పోలీసు విచారణలో విష్ణు ప్రియ

బెట్టింగ్ యాప్స్ వ్యవహారం అంతకంతకూ సీరియస్ అవుతున్న సంగతి తెలిసిందే. యాప్స్ మాయలో పడి చాలా మంది ఆత్మహత్యలు చేసుకున్న నేపథ్యంలో పోలీసులు ఇప్పుడు రంగంలోకి దిగిపోయారు. ఈ యాప్స్ ను ప్రమోట్ చేసిన ప్రముఖులపై దృష్టి సారించారు. వారిపై కేసులు నమోదు చేశారు. విచారణకూ పిలిచేశారు. ఈ క్రమంలో గురువారం పంజాగుట్ట పోలీసుల విచారణకు హాజరైన యాంకర్ విష్ణుప్రియ మొత్తం పూసగుచ్చినట్లుగా వివరాలు బయటపెట్టేసింది. అదేదో సామెత చెప్పినట్లుగా ఇలా అడగ్గానే.. అలా మొత్త చెప్పేసినట్లుగా విష్ణుప్రియ పోలీసుల విచారణలో ఏ ఒక్క అంశాన్ని కూడా దాచుకోకుండా నిజాయతీగా వ్యవహరించిందన్న వాదనలు అయితే వినిపిస్తున్నాయి. తాను బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన మాట వాస్తవమేనని ఒప్పేసుకున్న విష్ణుప్రియ.. ఆ ప్రమోషన్ ద్వారా తాను భారీ ఎత్తున డబ్బు తీసుకున్నట్లుగా కూడా వెల్లడించింది. 15 బెట్టింగ్ యాప్స్ కు తాను ప్రమోషన్ చేసినట్లుగా ఆమె ఒప్పుకుందని సమాచారం బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ కోసం తన ఇన్ స్టాగ్రాం ఖాతాను వినియోగించినట్లు విష్ణుప్రియా ఒప్పుకున్నట్లు సమాచారం. ఇక ఈ వ్యవహారంలో తనకు తెలిసిన విషయాలన్నీ చెప్పేశానన్న విష్ణుప్రియ.. అంతకుమించి తనకేమీ తెలియదని చెప్పింది. దీంతో విష్ణుప్రియ బ్యాంక్ స్టేట్ మెంట్లతో పాటు ఆమె మొబైల్ ఫోన్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల నోటీసుల మేరకు గురువారం ఉదయం తన న్యాయవాదిని వెంటబెట్టుకుని విష్ణుప్రియ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు వచ్చింది. మధ్యాహ్నం లోగానే విచారణను ముగించిన పోలీసులు ఆమెను వదిలిపెట్టారు.

# రాజమండ్రి షెడ్యూల్ పూర్తి



రామ్ పోతినేని కథానాయకుడిగా మైత్రీ మూవీ మేకర్స్ ఓ సినిమాను నిర్మిస్తోంది. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' విజయం తర్వాత మహేష్ బాబు పి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మాతలు. హీరోగా రామ్ 22వ చిత్రమిది. రాజమండ్రిలో సెకండ్ షెడ్యూల్ ముగించుకుని చిత్ర బృందం హైదరాబాద్ వచ్చింది. రాజమండ్రిలో 34 రోజుల పాటు నాన్ స్టాప్‌గా డే అండ్ నైట్ షూటింగ్ చేశారు. ఈ షెడ్యూల్‌లో రెండు పాటలతో పాటు ఒక యాక్షన్ సీక్వెన్స్, ఇంకా ఇంపార్టెంట్ టాకీ సీన్స్ చిత్రీకరణ చేశారు. రాజమండ్రి పరిసర ప్రాంతాల్లోని అందమైన లొకేషన్లను, అంతే అందంగా క్యాప్చర్ చేశామని చిత్ర బృందం తెలిపింది. రాజమండ్రిలో జరిగిన చిత్రీకరణలో హీరో రామ్ పోతినేని, హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే సహా రావు రమేష్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణేష్ తదితర తారాగణం మీద చిత్రీకరించారు. ఈనెల 28వ తేదీ నుంచి హైదరాబాద్ షెడ్యూల్ మొదలవుతుందని నిర్మాతలు తెలిపారు.

# వివాదం లేదంటున్న బేబీ వైష్ణవి

ఆ మధ్య ఒక ప్రీ రిలీజ్ ఈవెంట్ లో నిర్మాత ఎస్కెఎన్ మాట్లాడుతూ తెలుగమ్మాయిలకు అవకాశాలు ఇవ్వడం పెద్ద పొరపాటనే తరహాలో కామెంట్ చేయడం సోషల్ మీడియాలో చిన్నపాటి దుమారం రేపింది. అయన అన్నది వైష్ణవి చైతన్యనని రకరకాల అర్థాలు తీసేశారు నెటిజెన్లు. దానికి కారణం లేకపోలేదు. బేబీ కాంబినేషన్ ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా ఎస్కెఎన్ ఒక సినిమా ప్లాన్ చేసుకుంటే తర్వాత అదే కాంబో వేరే బ్యానర్ కు వెళ్ళిపోయింది. దీంతో ఆయన హర్ట్ అయిపోయి అలా అన్నాడనే కోణంలో అనాలిసిస్ చేశారు. తర్వాత ఆ ఉద్దేశంతో అనలేదని ఎస్కెఎన్ క్లారిటీ ఇచ్చిన సంగతి తెలిసిందే.తాజాగా జాక్ సాంగ్ లాంచ్ ఈవెంట్ లో వైష్ణవి చైతన్య ఈ వివాదం గురించి మాట్లాడింది. బేబీ టీమ్ తో పని చేయడం గొప్ప ఎక్స్ పీరియన్స్ అని, దురదృష్టవశాత్తు ఆ ప్రాజెక్టు ముందుకెళ్లలేదు తప్పించి ఎస్కెఎన్ ఎవరిని అన్నారో తెలియదని, ఆ మాటకొస్తే దాని గురించి వివరణ ఇస్తూ ఆయన వీడియో విడుదల చేసింది గుర్తు చేసింది. ఏదైతేనేం మొత్తానికి కాంట్రావర్సీ ఇక్కడితో ఆగిందని చెప్పాలి. అయినా ఇండస్ట్రీలో తరచుగా ఇలాంటి మార్పులు చేర్పులు సహజమే. ఒక జంట సంస్థ మారడానికి రకరకాల కారణాలు ఉండొచ్చు. అవన్నీ బయటికి రావు. రానప్పుడే ఊహాజనిత కథనాలు చక్కర్లు కొడతాయి. ఇక వైష్ణవి చైతన్యకు జాక్ సక్సెస్ చాలా ముఖ్యం. ఎందుకంటే బేబీ తీసుకొచ్చిన ఇమేజ్ నిలబెట్టుకోవాలంటే హిట్లు పడాలి. ఆశిష్ తో చేసిన లవ్ మీ ఇఫ్ యు డేర్ దారుణంగా పోయింది. తర్వాత చేస్తున్న సినిమా జాకే. సిద్దు జొన్నలగడ్డ లాంటి క్రేజీ హీరోతో డ్యూయల్ రోల్ చేసే ఛాన్స్ దక్కడం మాములు విషయం కాదు. వర్కౌట్ అయితే మంచి ఆఫర్లు తలుపు తడతాయి. ఇంకా టయర్ 1, 2 హీరోల దృష్టిలో పడని ఈ బేబీ భామకు జాక్ ఇవ్వబోయే బ్రేక్ ఎలా ఉంటుందో చూడాలి. తన డెబ్యూకి భిన్నంగా మంచి లవబుల్ పాత్ర దక్కిందని చెబుతున్న వైష్ణవి చైతన్య ఇందులోనూ పెర్ఫార్మన్స్ డిమాండ్ చేసే క్యారెక్టరే దక్కిందట.

